
# పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్




జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

8లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 9, జూన్ 2024 | 16 పేజీలు





2 లో..

# గ్రూప్-I పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

**111 మంది ఐడెంటిఫికేషన్ అధికారుల నియామకం**

**ఉదయం 8 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**9 గంటలకు తీసుకోనున్న బయోమెట్రిక్**

**ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు**

ప్రభాతవార్త, సూర్యాపేట:

నేడు జిల్లాలో గ్రూప్ I పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుంది. ఎనిమిది గంటలకే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. 9 గంటలకు అభ్యర్థుల నుండి బయోమెట్రిక్ తీసుకోవడం ప్రారంభమవుతుంది. టీజీపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అధికారులను నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. దివ్యాంగుల అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించారు. జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలకు ఏర్పాటు చేశారు.

## ఖరీఫ్‌లో రైతుల సాగుకు అందుబాటులో లిఫ్ట్‌లు..

నిలిచిపోయిన లిఫ్ట్‌ల మరమ్మత్తులు పూర్తి చేస్తాం

చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 8 ప్రభాతవార్త: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కృష్ణానది మీద ఏరా ్పటు చేసిన లిఫ్ట్‌లన్నింటినీ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అందుబాటులో ఉంచుతామని నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు అన్నారు.

2లో..

## ప్రభుత్వ శాఖల్లో బదిలీలు.. సిద్ధమవుతున్న జాబితా



8 లో..

నల్గొండ అర్బన్, ప్రభాతవార్త : జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీకి రంగం సిద్ధమవుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ నల్గొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు పూర్తి కావడంతో ఎన్నికల కోడ్ ముగియగా ద్రాష ప్రభుత్వం అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4వ తేదీన వెలువడినప్పటికి ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఆ తరువాత ఒక్కో శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలు కానుంది. జిల్లాలో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు స్థానచలనం కలగనున్నట్లు ఉద్యోగ వర్గాలు అంటున్నారు.

**యేళ్ళుగా ఒకే చోట ఉద్యోగులు**

**రెవెన్యూ ఉద్యోగుల్లో టెన్షన్**

**పోస్టింగ్ కొరకు పైరవీలు**

విరోచిత పోరులో విజయం

మూడుసార్లు ఎమ్మెల్సీగా పోటీ

మొదటి, రెండవ ప్రాధాన్యతలో మల్లన్నకే మెజారిటీ

మూడు రోజులు ఉత్కంఠంగా సాగిన కౌంటింగ్

అలసిన కౌంటింగ్ సిబ్బంది

గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న మల్లన్న

# మల్లన్న మజాకా





2 లో..

# గ్రూప్-I పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించారు. పరీక్షా సమయం ప్రారంభమనంతరం ఎవరిని కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకూడదు. అభ్యర్థులు బూట్లు కూడా వేసుకోకూడదు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే విధుల్లో ఉన్న అధికారులు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. మహిళలు ఆభరణాలను ధరించి వెళ్లకూడదు. సూర్యాపేటలో 8 రూట్లలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పకడ్బందీ నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. పరీక్షల పర్యవేక్షణకు 32 మంది జిల్లా అధికారులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 34 మంది అబ్జర్వర్లు, 73 మంది బయోమెట్రదిక్ తీసుకునేందుకు నియమించారు. 111 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను చేపట్టాలని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి. పరీక్ష సమయం ముగిసిన తర్వాతే అభ్యర్థులను బయటకు పంపాలి. కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ 6281492368 ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద నిగా ఉంచారు. ఇది ఇలా ఉండగా అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. పరీక్షలు రాసే అభ్యర్థులు బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఈనెల 9న ఉదయం కోదాడ నుండి సూర్యాపేటకు ఉదయం ఐదు గంటలకు, 5:45 గంటలకు, ఆ తర్వాత ప్రతి 15 నిమిషాలకకు ఒక బస్సు ఉంటుందని అధికారులు తెలిపారు. హుజూర్నగర్ నుండి ఉదయయం 6 గంటలకు, 7 గంటలకు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుంగతుర్తి నుండి ఉదయం 6 గంటలకు, 7:30 గంటలకు, 8:00 గంటలకు, 8:30 గంటలకు సూర్యాపేటకు వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. తిరుమలగిరి నుంది ఉదయం 6:50 గంటలకు, ఆ తర్వాత ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు సూర్యాపేటకు వచ్చేలా ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ నుండి ఉదయం 6:45 గంటలకు, ఆ తర్వాత ప్రతి అర్ధగంటకు ఒక బస్సు ఉంటుందని తెలిపారు. మిర్యాలగూడ నుండి ఉదయం 6 గంటల నుండి ప్రతి 30 నిమిషాలకు సూర్యాపేటకు ఒక బస్సు ఉంటుందన్నారు. ఖమ్మం నుండి ఉదయం 6 గంటల నుండి ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు సూర్యాపేటకు వస్తుందన్నారు. నల్లగొండ నుండి ఉదయం 6 గంటల నుండి ప్రతి 15 నిమిషాలకు సూర్యాపేటకు ఒక బస్సు సౌకర్యం కల్పించామన్నారు. జనగామ నుండి ఉదయం 6 గంటల నుండి ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు సూర్యాపేటకు నడపనున్నట్లు తెలిపారు. ఆయా ఆర్టీసీ డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.




# కుటుంబ సమస్యలతో యువకుడి ఆత్మహత్య

**జనగామ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** కుటుంబ సమస్యల కారణంగా యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల ప్రకారం.... బీహార్‌లోని నలంద జిల్లా పంచౌరాకు చెందిన ప్రమోషన్‌కుమార్ (23) జనగామ జిల్లాకేంద్రంలో హమాలీ పనిచేస్తుండేవాడని, పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో కిరాయికి తీసుకుని నివాసం ఉంటున్నాడని, అదేరూంలో కుటుంబ సమస్యల కారణంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మల్లన్న మజాకా

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

మూడు రోజులు ఉత్కంఠ బరితంగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు కొనసాగింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించక తప్పలేదు. అయినప్పటికీ గెలుపుకు నిర్ణయించిన ఓట్ల కోట రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంబించారు. 1,55,095 ఓట్ల కోట టార్గెట్‌గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈనెల 5న ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ఏడవ తేదీ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మూడు రోజులు అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, పోలీసులు అలసిపోయారు. వారి బాధలు వర్ణనాతీతం. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం నుండి 52 మంది పోటీ చేశారు. 50 మందిని ఎలిమినేషన్ చేస్తూ వచ్చి చివరకు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని ఎలిమినేషన్ చేసిన మీదట కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిచినట్లుగా అధికారులు ప్రకటించారు. చివరి వరకు ఉత్కంఠ భరితంగా కౌంటింగ్ జరిగింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు నాలుగు రౌండ్లు జరిగింది. ప్రతి రౌండ్‌లోను తీన్మార్ మల్లన్న ఆదిపత్యాన్ని ప్రదర్శించారు. 3,4 రౌండ్లలో రెండింటిలో కలిపి మల్లన్న 52,029 ఓట్లు సాధించగా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 48,134 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లలో మల్లన్న 18,565 ఓట్ల మెజారిటీని సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో మల్లన్న ఆదిక్యత సాధించినప్పటికీ గెలుపుకు అవసరమైన 1,55,096 ఓట్లు రాలేదు. మొదటి ప్రాధాన్యతలో 1,22,813 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత రెండో ప్రాధాన్యతలో ఎలిమినేషన్ చేస్తూ ఓట్లను లెక్కించారు. 52 మంది పోటీలో ఉండగా 50 మందిని ఎలిమినేషన్ చేస్తూ వచ్చారు. నాలుగో స్థానంలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి అశోక్, మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని ఎలిమినేషన్ చేశారు. ఆ తర్వాత 50వ ఎలిమినేషన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని చేశారు. దీంతో మల్లన్న గెలుపు ఖాయమైంది. రాకేష్ రెడ్డి కంటే మల్లన్నకు ఎక్కువ ఓట్లు రావడంతో గెలిచారు. నిర్ణయించిన కోట ఓట్లకు చేరుకోకపోవడంతో రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నిలక సంఘం వివరణకకు లేఖ రాశారు. ఎవరికి నిర్ణయించిన కోట ఓట్లు రాకపోవడంతో మెజార్టీ ఓట్లు సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిచినట్లుగా ప్రకటించాలా లేదా తదితర అంశాలపై రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికల సంఘానికి లేఖ రాసి వివరణ తీసుకున్నారు. అత్యధిక ఓట్ల మెజారిట వచ్చిన దవారిని గెలిచినట్లుగా ప్రకటించాలని ఎన్నికల సంఘం నుండి శుక్రవారం అర్ధరాత్రి తర్వాత సమాచారం అందడంతో మల్లన్న గెలిచినట్లుగా రిటర్నింగ్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మొదటి ప్రాదాన్యతలో నాలుగు రౌండ్ల ఓట్ల లెక్కింపులో 25,824 ఓట్లు చల్లనివిగా నిర్ధారించారు. ఇదిలా ఉండగా తీన్మార్ మల్లన్న మూడుసార్లు ఎమ్మెల్సీగా, ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2015లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 2021లో రెండవసారి ఎమ్మెల్సీగా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. 2024లో పోటీ చేసి గెలుపొందారు. 2019లో హుజూర్నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. మల్లన్నది యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం. మొదటి నుంచి పత్రికా రంగంలో పనిచేస్తూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, పార్టీ శ్రేణులు, పట్టభద్రులు ఎంతగానో సహకరించినందున కృషి చేయడంతో తాను ఎమ్మెల్సీగా గెలుపొందాలని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మల్లన్న హామీ ఇచ్చారు. నైతిక విజయం తనదేనని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. చట్టసభల్లోకి వెళ్లలేకపోయినప్పటికీ ప్రజాక్షేత్రంలో ఉండి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరు సాగిస్తానన్నారు. కాగా మూడు రోజులపాటు కౌంటింగ్ జరగడంతో ఒక వైపు అధికారులు మరోవైపు సిబ్బంది నానా అవస్థలు పడ్డారు. అలసిపోయారు. వారి బాధలు వర్ణనాతీతం. కుర్చీలోనే కునుకు తీశారు. షిఫ్టుల వారీగా సిబ్బంది ఓట్లు లెక్కించారు. కొంతమంది సిబ్బంది డిహైడ్రేషన్‌కు గురయ్యారు. పోటీ చేసిన అభ్యర్థులు కూడా మూడు రోజులపాటు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బిపి, షుగర్ ఉన్నవారు మందులను అక్కడికే తెచ్చుకొని వేసుకున్నారు. వివిధ పార్టీల నుండి వచ్చిన ఏజెంట్లు కూడా ఇబ్బందులు పడక తప్పలేదు. ఈనెల 9 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని పోలీసులు సూచించారు. తీన్మాట్ మల్లన్న గెలుపుతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, క్యాడర్ హర్షం ప్రకటించింది. విరోచిత పోరాటంలో విజయం సాధించారని పార్టీ శ్రేణులు అన్నారు. రాజకీయంగా మల్లన్న మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.




# ఖరీఫ్‌లో రైతుల సాగుకు అందుబాటులో లిఫ్టులు..



(మొదటి పేజీ తరువాయి..)

శనివారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం వద్ద ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను పరిశీలించిన అనంతరం హుజూర్‌నగర్ ఆర్‌అండ్ బి అతిది గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రా ష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ సమీక్ష సమా వేశంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగుకు అవసరమైన విధంగా నియోజకవర్గంలో ఉన్న 35 లిఫ్ట్‌లను పని చేసేలా వాటిని మరమ్మతులు చేయాలని ఆదేశించార న్నారు. నియోజకవర ్గంలోని అమరవరం లిఫ్ట్ కింద 3690 ఎకరాలు ఆయకట్టు ఉందన్నారు. ఈ లిఫ్ట్‌కు సంబంధించి 3 పంపులు, 4 మోటార్లు, ఒక ట్రాన్స్‌ఫార్మర్ పని చేయడం లేదని వీటిని త్వరలో బాగు చేసి రైతులకు లిఫ్ట్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే నియోజకవర్గంలో తాతా ్కలికంగా పని చేయని పెదవీడు, రామచంద్రాపురం, చౌటపల్లి, ఎర్రగట్టు, చీపురేనికుంట లిఫ్ట్‌లకు మోటార్ సమస్య, పైపులైన్, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసి రెండు వారాల్లో లిఫ్ట్‌లుపని చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం కృష్ణానదిలో తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వల్ల వర్షాలు కురిస్తే కృష్ణానది ద్వారా గానీ, లే దా వాగులు, వంకల వల్ల లభ్యమైన నీటిని లిఫ్ట్‌ల ద్వారా సాగుకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 35 లిఫ్ట్‌లు ఐడిసి అధి కారుల పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో పని చేసేలా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు ఉనా ్నయని అందుకోసం నిధులు కూడా విడుదలైనట్లు తెలిపారు. లిఫ్ ్టల నిర్వహణకు సంబంధించి ఈనెల 10న కోదాడలో మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్, కోదాడ, పాలేరు ప్రాంతాల్లో ఉన్న లిఫ్ట్‌ల నిర్వహణ, పని తీరువిషయమై నీటిపారుదల శాఖ అధికారులు లిఫ్ట్ పరిదిలోని రైతులు, ప్రజా ప్రతినిదులతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ ఎస్ఈ ఎస్.నర్సింహారావు, ఈఈ కె.శ్రీనివాస్, డీఈ భిక్షం , ఇతర నీటిపారుదలశాఖ అధికారులు ఉన్నారు.

# ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్టు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

భారీ స్థాయిలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను టాస్కఫోర్సు, దామెర పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 50లక్షల విలువల గల 192 కిలోల గంజాయితో పాటు ఒక కారు మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గజ్జి సహదేవ్(29), గోరికొత్తపల్లి, భూపాలపల్లి జిల్లా, ప్రస్తుతం పెగడపల్లి డబ్బాల వద్ద నివాసం ఉంటున్నాడు. జైయోగేశ్వర్(27), సోమన్నేర్, అహ్మద్‌నగర్, షిరిడీ, మహారాష్ట్ర, సోమనదత్ రాందాస్ కాలాటి(24) కలాట్ వాడీ, బీడ్ జిల్లా మహారాష్ట్రకు చెందిన వారు కాగా ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు పాండు, నివాసం కూరమనూర్, ఒరిస్సా, లక్ష్మితాటే, వికాస్ తాటే నివాసం పంచవటి మహారాష్ట్ర ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసి నిందితుడు గజ్జి సహదేవ్ కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తుండగా ఇదే నిందితుడికి మిగితా నిందితులతో పరిచయం అయింది. ఈ పరిచయం కాస్త స్నేహంగా మారింది. వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు మండలం తునగొండ గ్రామ పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరళించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు. ఇదే తరహాలో గజ్జి సహదేవ్ పోలీసులు అరెస్టు చేసిన మిగతా నిందితులతో కల్సి తునుగొండలో 192 కిలోల గంజాయిని కొనుగోలు చేసి దానిని రెండు కిలోల చొప్పున 96 ప్యాకెట్లలో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి చింతూరు నుండి ఏటూరునాగారం, ములుగు మీదుగా మహారాష్ట్రకు నింధితులు కారులో గంజాయిని తరళిస్తున్నట్లు పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఈ రోజు ఉదయం టాస్క్ ఫోర్సు, దామెర పోలీసులు తమ పరిధిలో శ్రీహర్ష స్కూల్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిధితులు కారులో తప్పించుకొని పారిపోయే క్రమంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమై నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరళించారు. పోలీసులు అరెస్టు చేసిన నిదితుల్లో గజ్జి సహదేవ్‌పై గతంలో హనుమకొండ, ఏనుకూరు, పర్కాల పోలీస్ స్టేషన్‌లో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ ఏసులు నమోదు కాబడ్డాయి. ఈ ముఠా సభ్యులను అరెస్టు, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్సు ఏసీపీ మదుసూదన్, ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు, ఎస్ రవికుమార్, ఎస్ఐలు నిస్సార్‌పాషా, శరత్‌కుమార్, దామెర ఎస్ఐ అశోక్, ఏఏవో సల్మాన్‌పాషా, టాస్క్‌ఫోర్సు హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, కృష్ణ, కానిస్టేబుళ్లు, నాగరాజులను పోలీస్ కమీషనర్ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ః ఎమ్ఈవో బాలునాయక్

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 8ః**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అనుముల మండల విద్యాధికారి బాలునాయక్ పిలుపు నిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం హాలియాలోని ప్రాథమిక పాఠశాలలో అనుముల ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ బడి ఈడు పిల్లలందరిని గుర్తించి పాఠశాలలో చేర్పించాలని, అదే విధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం కల్పించే ప్రత్యేక సౌకర్యాలు తెలియపరిచి వారిని కూడా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠవాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న యూనిఫాం, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి, రాగిజావ లాంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్చి డబ్బులు వృధా చేసుకోవద్దని కోరారు. ఎవరైనా బడి మానేసినట్లైయితే బడిబాట కార్యక్రమంలో వారి తల్లి తండ్రులతో మాట్లాడి బడి మానేసిన వారిని మళ్లీ పాఠశాలలో చేర్పించా



లన్నారు. అనంతరం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంమూర్తి, చంద్రుడునాయక్, కరుముల వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, గ్రేస్ రమోల, లోక్యానాథ్, నిర్మల, వెంకటేశ్వర్లు, మధు, రజిత, సౌజన్య, శీలం చంద్రయ్య, రాములు, లక్ష్మయ్య, గంగాధరాచారి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో అవినీతిపై కమిషనర్‌కు వినతి

**చౌటుప్పల్, జూన్ 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చేనేత సహకార సంఘం సభ్యులు రాష్ట్ర చేనేత కమిషనర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ నెల 3న సంఘం సమావేశం అంటూ తమ వ్యక్తిగత వ్యక్తులపై ఆర్డర్ పారాలను వ్రాసుకుని తీర్మాణాలు చేస్తూ పది వాటాలను వారికి అనుకూలమైన వారికి ఆర్డర్ ఫారములు చేసినారు. కార్యవర్గం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చేనేత సహకార సంఘం నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు



తీసుకోవాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గోశిక రవి, జి.నర్సింహా, నర్సింహులు, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, భిక్షపతి తదితరులున్నారు.

## రామోజీరావు మృతి పట్ల టిడిపి నేతల దిగ్భ్రాంతి

**చౌటుప్పల్, జూన్ 8 ప్రభాతవార్త**



జుప్రముఖ వ్యాపారవేత్త రామోజిరావు అకాల మరణం తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరనిలోటని టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య అన్నారు. రామోజిరావు మృతి పట్ల శనివారం టిడిపి మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. జర్నలిజం, చలన చిత్ర రంగాల్లో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు యాదవ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, సుంకరి జంగయ్యగౌడ్ తదితరులున్నారు.

## తీన్మార్ మల్లన్నను సన్మానించిన బీబీనగర్ నాయకులు

**బీబీనగర్, జూన్ 8 ప్రభాతవార్త** పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను శనివారం హైద్రాబాద్‌లో బీబీనగర్‌కు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, కాసుల ఆంజనేయులుగౌడ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధయ క్షులు ఎండి.మోయిన్, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కాసుల అజయ్‌కుమార్ గౌడ్ తదితరులున్నారు.



## దుర్గమ్మ పండుగ బ్రహ్మోత్సవాల్లో 'కసిరెడ్డి' ప్రత్యేక పూజలు

**బీబీనగర్, జూన్ 8 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న దుర గ్గమ్మ పండుగ బ్రహ్మోత్సవాల్లో శనివారం మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రామోజిరావుకు జర్నలిస్టుల ఘన నివాళులు

**బీబీనగర్, జూన్ 8 ప్రభాతవార్త**




బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం రామోజిరావు మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరుమూళ్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బొమ్మగోని గురులింగంగౌడ్, రావుల నవీన్‌కుమార్, దిగోజు నాగచారి, సాయికుమార్, నెల్లుట్ల శ్రీశైలం, బాలక్రిష్ణ, మురిగాడి శ్రీనివాస్, శ్రీశైలం తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో పాడి గేదెలు మృతి

**త్రిపురారం,8జూన్,ప్రభాతవార్త:**



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని తుంగ తండా గ్రామ పంచాయతీ శివారులో తుంగపాడు బందం పరిసర ప్రాంతాలలో మేతకు వెళ్లిన దనావత్ మంగ్య,ధనావత్ తులషాలకు చెందిన పాడి గేదెలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించినట్లు తెలిపారు.వాటి విలువ సుమారు రూ.లక్ష 80 వేలు ఉంటుందని తెలిపారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

**శాలిగౌరారం ప్రభాతవార్త:**



నేల మీద తెగిపడిన విద్యుత్ తీగలు రెండు గేదెలకు యమా పాశలాయ్యాయి. మేత మేస్తున్న రెండు గేదెలు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి. శాలిగౌరారం మార్కెట్ కాలనీకి చెందిన బొడ్డు నాగరాజు రెండు గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఇటీవల వేచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. తెడి పడిన తీగల వద్ద గేదెలు గడ్డి మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ దాదాపు 50 వేల వరకు ఉంఉటందని బాధితుడు నాగరాజు తెలిపారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లే తన రెండు గేదెలు హృతి చెందాయని అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

## నైపుణ్యము మెలకువలే లక్ష్యంగా టాస్క్ శిక్షణ

**కోదాడ ప్రభాతవార్త:**



విద్యార్థులకు టాస్క్ శిక్షణ సంస్థ ఇచ్చే శిక్షణతో ఉపాధి అవకాశాలు పొందేందుకు కావలసిన నైపుణ్యత మెలకువలు అలవడతాయని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావులు పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శనివారంతో పూర్తి అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణతో బీటెక్ విద్యార్థినులు ప్రోగ్రామింగ్ సి డేటా స్ట్రక్చర్ అంశాలపై సివిల్ ఈసీఈ విద్యార్థినులు ఉపాధి అవకాశాలను పొందే విధంగా నైపుణ్యతను పెంచుకునే అవకాశం లభించిందన్నారు. కళాశాల విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం అభినందనీయమన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. బాధిత కుటుబాన్ని ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, కృష్ణ స్వామి, నాగిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, అజయ్ రెడ్డి తదితరులున్నారు.

# గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లు పరిశీలన

## -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*



గ్రూప్-1 పరీక్షల నిర్వహణకై చేపడుతున్న ఏర్పాట్లను స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులతో శనివారం జనగామ పట్టణంలో సందర్శించి పరిశీలించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 14కేంద్రాల్లో 3,697మంది అభ్యర్థులు హాజరవుతున్నందున పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అనం తరం సీసీకెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. తరగతి గదులలో సిట్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. నిరంతర విద్యుత్‌సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయానికి 144సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, అభ్యర్థులకు పరీక్ష సమయాలలో ఆర్‌టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. హాల్‌టికెట్‌ను ఏ4సైజ్ పేపర్‌లో కలర్‌ప్రింట్ తీసుకోవాలని, హాల్‌టికెట్‌పై అభ్యర్థులు ప్రస్తుత పాస్‌ఫోటోను అతికించాలన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో సరిగా కనిపించని వారు గెజిటెడ్ అధికారి సంతకం లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్‌తో అటెస్ట్ చేయించి మూడుపాస్ ఫోటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఉదయం 9గంటల నుంచే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తామని 9.30గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ఉంటుందని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే 10గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, ఈవిషయం అభ్యర్థులు గ్రహించాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లు, ఆభరణాలు ధరించరాదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్‌పెన్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమవెంట తెచ్చుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన భూపాలపల్లి పోలీసులు

*భూపాలపల్లి, జూన్08, ప్రభాతవార్త*

24 గంటల వ్యవధిలో హత్య కేసును భూపాలపల్లి పోలీసులు చేదించారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పంగ రమేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో అనారోగ్యంతో భాదపడుతున్న క్రమంలో తన దగ్గర బంధువైన దొంత మల్లేష్ నుండి రెండు లక్షల రూపాయలను అప్పుగా తీసుకున్నారు. అందులో కొంత తిరిగి ఇవ్వగా మిగతా డబ్బులను ఇవ్వాలని పదే పదే మల్లేష్‌తో పాటు తన కొడుకు రమేష్‌ను ఇబ్బంది పెట్టడం జరిగింది. ఈనెల 6న మృతుడు రమేష్ తన అత్తగారి ఊరైన సుల్తాన్‌బాద్ మండలం గట్టిపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడికి వచ్చిన మల్లేష్ అతని కొడుకు నాగరాజు ఇద్దరు డబ్బుల విషయంలో రమేష్‌తో గొడవకు దిగారు. తర్వాత రమేష్ అక్కడి నుండి భూపాలపల్లికి వచ్చాడు. డబ్బులు ఇవ్వడం లేదని రమేష్ మీద కోపం పెంచుకున్న మల్లేష్, నాగరాజులు ఇద్దరు ఒక పథకం ప్రకారం భూపాలపల్లికి వచ్చి దండు జితేందర్ అనే వ్యక్తిని కలుపుకొని అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రమేష్ తన ఇంటిలో నిద్రిస్తుండగా డోర్‌ను బలవంతంగా తీసి లోపలికి వెళ్లి డబ్బులు ఇవ్వమంటే ఇవ్వవా అని విపరీతంగా పిడిగుద్దులు గుద్దుతూ ఒకరు నోరు మూసి మిగతా ఇద్దరు చాతి మీద కడుపులో బలంగా తొక్కుతూ ప్రాణాలు పోయేట్టు చేసినారు. తదుపరి చనిపోయారని నిర్ధారించుకున్న అనంతరం ఎటువంటి ఆధారాలు లేకుండా గదులను శుభ్రం చేసి అక్కడి నుండి పారిపోయారు. చుట్టుపక్కల వారి సమాచారం మేరకు రమేష్ కుటుంబ సభ్యులు భూపాలపల్లి పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు చుట్టు పక్కల ఉన్న సీసీ టీవీ కెమెరాల ఆధారంగా హత్యకు పాల్పడిన ముగ్గురిని విచారించగా నిజంను ఒప్పుకున్నారు. కాగా 24 గంటల పరిధిలో కేసు విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలుపగా ఈ సమావేశంలో చిట్యాల సీఐ మల్లేష్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది వెంకటరెడ్డి, సతీష్, సురేష్, విజేందర్, అశోక్, చంద్రశేఖర్‌లను అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 5147కేసులు పరిష్కారం

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

*జనగామ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :*



జాతీయ లోక్ అదాలత్ ద్వారా మొత్తం 5147కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. జనగామ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకోవడం ద్వారా సివిల్ కేసులలో చెల్లించిన కోర్టు ఫీజు కూడా తిరిగి పొందవచ్చునని తెలిపారు. కేసులను ఆస్థిపరమైన కేసులు, కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ మధ్యవర్తిత్వం లా ఒక మంచి వేదిక అని తెలిపారు. కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరువర్గాలు గెలిచినట్టేనని తెలిపారు. ఈకార్యక్రమంలో మొదటిగా బీఎస్ఎన్ఎల్ కేసులను పరిష్కరించారు. ఈరోజు ఐదు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి బెంచ్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ, మెంబర్ అడ్వకేట్ కె.చంద్రశేఖర్, రెండవ బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, బెంచ్ మెంబర్ సిహెచ్.కిరణ్‌కుమార్, మూడవ బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, మెంబర్ అడ్వకేట్ జి.రేఖ, నాల్గవ బెంచ్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, మెంబర్ అడ్వకేట్ జి.కవిత, ఐదవ బెంచ్‌లో సెకండ్‌క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ డి.వెంకట్రాం నర్సయ్య లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ జాతీయలోక్ అదాలత్‌లో చాలా కేసులను పరిష్కరించినట్లు అందులో ముఖనయంగా సివిల్, క్రిమినల్, మోటారు యాక్సిడెంట్, ఎలక్ట్రికల్ కేసులు, బీఎస్ఎన్ఎల్, ట్రాఫిక్, ఫ్యామిలీ, మీటర్స్, ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించడం జరిగిందని, మొత్తం సివిల్ కేసుల్లో 65, క్రిమినల్ కేసులు 1200, ప్రీ లిటిగేషన్ కేసులు 3,882, మొత్తం కేసులు 5,147 పరిష్కరించడం జరిగిందని తెలియచేశారు. ఈకార్యక్రమం అనంతరం జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ కేసులు పరిష్కరించుకున్న కక్షిదారు లందరికి, పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, న్యాయవాదులు కేసులు సెటిల్ అయ్యేందుకు గాను సహకారం అందించారు.

# పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :*

ఈనెల 11వ తేదీనుంచి ప్రారంభం కావాల్సిన కేయూ పీజీ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బీఎస్ఎల్.సౌజన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వ హించేది త్వరలో తెలుపు తాము అని విద్యార్థులు, కళాశాలల యాజ మాన్యం గ్రహించాలని తెలియ చేశారు.

# మృగశిర కార్తె సందర్భంగా కిటకిటలాడిన చేపల మార్కెట్

*రాయపర్తి, ప్రభాతవార్త :*



శనివారం మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపల మార్కెట్‌లు చేపల కొనుగోళ్ళ దారులతో కిటకిటలాడాయి. మృగశిర కార్తె రోజున చేపలు తింటే మంచిదని, ఎలాంటి జబ్బులు దరిచేరవని ప్రజలు విశ్వసిస్తుంటారు. దీంతో మత్స్యకారుల వాడల్లో ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మత్స్యకారుడు సోడపు రాజు మాట్లాడుతూ చేపలు తినడం వలన ప్రజలకు ఏ విటమిన్, సమృద్ధిగా పోషకాలు లభిస్తాయన్నారు. మాకు ప్రభుత్వం నుంచి నాణ్యమైన సబ్సిడీ చేప పిల్లలను పట్టుబడి పట్టేందుకు మాకు కవాల్సిన వనరులను సమకూర్చాలని, మాది రాయపర్తి మండలం కేంద్రం. మాకు ఉన్న చుట్టుపక్కల గ్రామాలలోని మత్స్యకారులు వచ్చి చేపలు అమ్ముకుంటారు. సరైన మార్కెట్ లేనందున మేము పట్టిన చేపలు అమ్మకుండా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నాడు. కావున స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు మా దృష్టి సారించి రాయపర్తి మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు.

# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకి ఏర్పాట్లు పూర్తి

*గణపురం, ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో రేపు జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నలుబాల సుమన్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ వాసుదేవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో 360 అభ్యర్థులు పరీక్షకి హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఉదయం తొమ్మిది గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం 10 గంటలకి గేట్ మూసివేసి ఎవరిని కూడా అనుమతించరు. కావున అభ్యర్థులు అందరూ నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రం కి చేరుకోవాలని తెలియజేశారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## -ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్

*జనగామ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :*



ఈనెల 17న జరిగే బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్ ఐపీఎస్ కోరారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో శనివారం జిల్లాకేంద్రం లోని ముస్లిం మైనార్టీ నాయకులు, మజీద్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాకేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. సమావేశంలో ఎస్‌హెచ్ఓ ఎల్.రఘుపతిరెడ్డి, జనగామ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చేపలకు భలే గిరాకీ



### మృగశిర కార్తె రోజున భారీగా కొనుగోళ్లు
### కొనుగోళ్ల కోసం క్యూకట్టిన జనం

*డిండి, జూన్ 8, ప్రభాతవార్త*

మృగశిర కార్తె సందర్భంగా స్థానిక ప్రజలు చేపలు కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యంగా ఉంటామని పూర్వకాలం నుండి నానుడి వినిపోస్తోంది. దీంతో స్థానిక ప్రజలు చేపలను ఎంత ఖరీదైన పెట్టి కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. మండే ఎండల నుంచి ఉపశమనం కలిగించే మృగశిర కార్తె నేటి నుండి మొదలైంది. మృగశిర కార్తెకు వ్యవసాయ పరంగానే కాక, ఆహార, ఆరోగ్య పరంగా కూడా విశేష ప్రాధాన్యం ఉంది. రోహిణి కార్తె వేళ మండే ఎండలతో సతమతమైన ప్రజలు..తొలకరి జల్లులను మోసుకొచ్చే మృగశిర కార్తె కోసం ఎదురు చూస్తారు. కార్తె ప్రారంభం నుంచే వానాకాలం మొదలవుతుంది. తద్వారా భూగర్భజలాల మట్టం పెరిగి నీటి సమస్య తీరుతుందని భావిస్తారు. మృగశిర కార్తెనాడు చేపలను ఆహారంగా తీసుకుంటే శ్వాస కోశ ఇబ్బందులు తొలగుతాయన్న నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో డిండి మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ప్రజలు చేపల కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. బొచ్చె,రవ్వ, బంగారు తీగ, కట్ల, శీలావతి, కొర్రమేను తదితర తెల్లచేపలకు డిమాండ్ బాగా పెరిగింది. పైగా వారాంతాలు కావడంతో వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో స్థానికంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కుంటలు, పూర్తిగా ఎండిపోయాయి. దీంతో చేపలు దొరకక ఇతర ప్రాంతాల నుండి లారీలలో, వ్యాన్లలో వ్యాపారులు చేపలను తీసుకురావల్సి వస్తోంది. అందుకే రవాణా ఛార్జీలను కలుపుకుని అధిక రేట్లకు విక్రయించామని చెబుతున్నారు. మృగశిర వేళ డిమాండును దృష్టిలో ఉంచుకొని చేపలధరలు కిలో రూ.200 నుంచి రూ.250 వరకు విక్రయిస్తున్నారు. దీంతో చేపల మార్కెట్లతోపాటు రహదారుల వెంట కొనుగోళ్ల సందడి కనిపించింది. అలాగే పలువురు ఆయుర్వేద వైద్యులు ఉబ్బస రోగులకు చేప పిల్లలను మందుగా పంపిణీ చేయడానికి సిద్ధమయ్యారు.

# బుద్ధ వనం దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తాం

### -మంత్రి జూపల్లి కృష్ణారావు

*ప్రభాతవార్త, నాగార్జునసాగర్, జూన్ 8:*

మంత్రి జూపల్లి కృష్ణారావు టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంను సందర్శించాం, బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తాం. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనంకు పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతాం, బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనంను అగ్రస్థానంలో నిలిపేందుకు కృసి చేస్తాం. యావత్ భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. నాగార్జున సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తప్పక సందర్శించాల్సిన ప్రాంతం బుద్ధవనం, శనివారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నివాసం నుండి మంత్రి జూపల్లి కృష్ణారావు, మిర్యాలగూడె ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి బుద్ధ వనమును సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా బుద్ధవనం అంతర్జాతీయ బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనంను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. బౌద్ధ విశ్లేషకులు శివనాగిరెడ్డి బౌద్ధ విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం బుద్ధవనంలో బుద్ధుని పాదాల వద్ద వారు పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత బుద్ధవనంలో మహాస్తూపం, స్తూపవనం, జాతక వనం, ధ్యాన వనంలను వారు తిలకించారు. మహాస్తూపం లోపల కొంత సేపు ధ్యానం చేశారు. బుద్ధవనం విశేషాలను ప్రముఖ బౌద విశ్లేషకకుడు డాక్టర్ ఈమని శివనాగడిరెడ్డి వారికి వివరించారు. బుద్ధవనంలో దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం విజయ్ విహార్‌లో బుద్ధవనం అభివృద్ధి పనుల పురోగతి, మెరుగైన వసతుల కల్పనపై బుద్ధవనం, పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరమల కొండ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుకూరి రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, యువజన కాంగ్రెస్ సురేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ జీఎం ప్రాజెక్ట్స్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్నేహపూర్వక రాజీ అనేది ప్రశాంత జీవితానికి పునాది

### -జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం ఉత్తమమైన మార్గం
### -సమయం, డబ్బు వృధా కాదు మరియు మనశాంతిగా బతకవచ్చు...
### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

కేసుల్లో ఇరుక్కొని పోలీసు స్టేషన్, కోర్టుల చుట్టూ తిరిగితే జీవితం విలువైన సమయం, డబ్బు కోల్పోయి మానసికంగా ఇబ్బంది పడవలసి వస్తుందని, ఒకరితో ఒకరు రాజీ కుదుర్చుకుంటే స్నేహ పూర్వకంగా ఉంటే ప్రశాంతంగా జీవించవచ్చు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. జిల్లా కోర్టు, సీనియర్ మరియు జూనియర్ సివిల్ కోర్టుల్లో లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ...ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా మసులకుంటే, రాజీ పడితే ఎటువంటి వివాదాలు ఉండవని అందరూ సుఖ శాంతులతో జీవించవచ్చు అని జడ్జి గారు అన్నారు. అందరు రాజీ మార్గంలో ప్రయాణించినప్పుడు వూరు వాడ అంత ప్రశాం తంగా ఉంటుందని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామ చంద్రరావు గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, అడిషనల్ పి. రఫీక్ గా, బెంచ్ మెంబర్లు కాళిదాసు విష్ణుచందర్, వేషాల రవీందర్, పారనంది సురేందర్, మచ్చ వసంత, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,జూన్8,ప్రభాతవార్త*

జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పత్తి విత్తన దుకాణాలను క్షున్నంగా తనిఖీ చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. వానకాలానికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడొద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే వ్యవసాయ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న డీలర్లు నియమనిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని నిబంధనలు పాటించని విత్తన డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలపై నిఘా పెట్టి ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లైతే వారిపై విత్తన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. విత్తన సరఫరా ఎక్కడా ఇబ్బంది లేదని సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, వివిధ మండలాల వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాదినిరోదక టీకాలు వందశాతం నమోదు చేయాలి

### -డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త*

జిల్లాలో వ్యాది నిరోదక టీకాలు వందశాతం అయ్యేలా చూడాలని డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్ కాలనీ సబ్‌సెంటర్ పరిధిలో ఇందిరానగర్, యుపి ఎస్‌సి సెంటర్‌ను సందర్శించి పరిశృలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదును 12వారాల్లోపు చేయాలని, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరి నుండి ఐదు సంవత్సరాలలోపు అందరికి టీకాలు ఇప్పించా లన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత ఉందో లేదో ప్రతిసారి చెకప్‌కు వచ్చినప్పుడు పరీక్షించాలని రక్తహీనత ఉన్నట్లైతే ఐరన్ ఫొలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఇవ్వాలని, మొదటి రెండు చెకప్‌లు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్‌లు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్త్రీ వైద్యనిపుణులచే పరీక్షలు చేయించుకునేలా ఆశావర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వర్షాకాలలంలో కిటక జనిత వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గున్యా వ్యాదులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే నిర్వ హించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్త అశ్విని, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా తెలుగు మహాసభలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త*



అమెరికాలో జరిగే తెలుగు ప్రజల మహాసభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాలొ ్గన్నారు. అమెరికాలో మూడు రోజుల పాటు జరుగుతున్న తెలుగు మహా సభల్లో అమె రికాలో స్థిరపడిన తెలుగువారిని అభినందించడంతో పాటు తెలంగాణ ప్రాంతంలోని పేద ప్రజలకు అదేవిధంగా ప్రభుత్వానికి సహాయ సహ కారాలు అం దించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

## .. గ్రామాల్లో బడిబాట కార్యక్రమం

*చండూరు రూరల్,8జూన్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలో గడపగడపకు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య అందుతుందని,పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యా లను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు.లక్షలు ఖర్చు పెట్టి ప్రైవేట్ స్కూల్లో పిల్లలను చేర్పించవద్దని,ప్రభుత్వ బడులలో మాత్రమే పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత నాణ్యమైన మెరుగైన విద్య అందిస్తున్నందున అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అన్నారు.ప్రభుత్వం యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, తదితర సౌకర్యాలు కల్పిస్తుందని,మంచి విద్యతో ఆలోచనా శక్తి పెంపొందుతుందని అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని పడమటితాళ్ల,



ఉడతలపల్లి, బోడంగిపర్తి, తాస్కానిగూడెం,కోటయ్యగూడెం,సిర్దేపల్లి గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం,ఉపాధ్యాయులు నరసింహారావు, వాసంతి, గురజాల ధనయ్య,కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, అలివేలు, విజయలక్ష్మి, సుమలత, సిఆర్‌పి సైదులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




# వైదిక బ్రహ్మణ సంఘం సమస్యలను పరిష్కరించాలి

..మురుకుంట్ల రాజేశ్వర శర్మ



*చండూరు,8జూన్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం సమస్యలను పరిష్కరించాలని మురుకుంట్ల రాజేశ్వర శర్మ కోరారు. తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం సమావేశం హైద్రాబాద్‌లో నిర్వహించిన సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతి ద్వారా కోరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు,శాఖ పరంగా జనన గణన ,అర్చక పురోహితుల రక్షణకోసం ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొనట్లు తెలిపారు. బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటులో భాగంగా చైర్మన్‌తోకానీ, డైరెక్టర్‌తో గాని కాకుండా తెలంగాణ బ్రాహ్మణ సంఘం నాయకులను నియ మించాలని, ధూప దీప నైవేద్య పథకాల ప్రక్షాళన,బ్రాహ్మణులపై జరుగు తున్న దాడులు, కించపరిచే వ్యక్తులపై అట్రాసిటి కేసు చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రముఖ్యమంత్రిని తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం కోరు తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేరం భాస్కరశర్మ,ఉప్పల బాలసుబ్రమణ్యం, మాడ పాపయ్య శర్మ,వేమవరపు వెంకటరమణ,చిలువేరు ప్రవీణ్‌శర్మ, చిలువేరు హరికిషన్ శర్మ,చిలువేరు అజయ్‌శర్మ,పాల్గొన్నారు.

# యాతం వీరయ్య మృతి బాధాకరం

*చింతపల్లి,8జూన్,ప్రభాతవార్త:*




చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన యాతం వీరయ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ ముద్రు పాండురంగారావు శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, వెయ్యి రూపా యల ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామం లో ఎవరు చనిపోయినా వారి కుటుంబానికి ఇదేవిదంగా ఆర్థిక సహా యం అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్ యాదవ్,కాయితి శ్రీనివాస్‌రెడ్డి, ఉడుత లింగయ్య,దాసరి వెంకటయ్య,మెరిక లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి కళ్యాణోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో మూసినది తీరమున కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గంగా భవాని దేవాలయం తృతీయ వార్షికోత్స వములు ఈ నెల 7 నుండి ప్రార ంభమయి ఘనంగా నిర్వహించబడుతున్నాయి. వార్షికోత్స వ ఉత్స వాలలో భాగంగా శనివారం ఆదయం వేదపారాయణం, మంటప పూజలు, బలి, మహా పూర్ణాహుతి, మంటపోద్వాసన, అపభృద స్నానము నిర్వహించారు.మధ్యాహ్నం అమ్మవారి శాంతి కళ్యాణం ఉత్స వాలను వేద పండితులు జి.ఎస్. వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమములు ఆశీర్వచన, తీర్థప్రసాద వినియోగం, అమ్మవారి బోనాలు గంగా భవాని దేవాలయ కమిటి, గంగపుత్ర సంఘం అమ్మనబోలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాలకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిధిగా



పాల్గొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,బింగి కొండయ్య, దూదిమెట్ల సత్తయ్య, బెల్లి సైదులు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి చామలకు శుభాకాంక్షలు తెలిపిన :వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి

*మునుగోడు,8జూన్,ప్రభాతవార్త:*

భువనగిరి పార్లమెంట్ సభ్యులు గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శని వారం తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ,పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసినవారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, వంగాల యాదగిరిరెడ్డి, జంగిలి నాగరాజు ఉన్నారు.



# చామలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రతిష్మాత్మక విజయం సాధించిన చామల కిరణ్ కుమార్‌ను నార్కట్‌పల్లి మండల మాజి జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి , నల్లగొండ గద్దర్ కాసాల నర్సిరెడ్డి మరియు స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఆమన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సైడ్ బార్మ్ పనులు గాలికి

– ప్రమాదాలకు నిలయంగా ఎన్గల్-బండపల్లి రహదారి

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం ఎన్గల్-బండపల్లి రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట నుంచి బండపల్లి మీదుగా బావుసాయిపేట గ్రామం వరకు తారు రోడ్డు మెంటెనెన్స్‌లో భాగంగా రోడ్డు వేశారు. ఆరు మాసాల క్రితం రోడ్డు నిర్మించినప్పటికీ గుత్తేదారు ఇప్పటి వరకు సైడ్ బార్మ్‌లో భాగంగా మొరం పోయకపోవడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చేటప్పుడు రోడ్డుదిగి మళ్లీ రోడ్డు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. బండపల్లి గ్రామంలో మూడు నెలల క్రితం ధాన్యం లారీ బోల్తా పడింది. అలాగే ఎన్గల్ గ్రామ శివారులో కారు బోల్తా పడి పలువురికి గాయాలు అయ్యాయి. వీటితోపాటు పలు ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. బండపల్లి గ్రామంలో కూడా రెండు రోజుల క్రితం కారు అదుపు తప్పింది. సైడ్ బార్మ్ పనులు చేపట్టకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు స్పందించి సైడ్ బార్మ్ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*చింతపల్లి,8జూన్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన మామిళ్ల వెంకటేష్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి మహాదేవ్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ఏషామోని గణేష్ యాదవ్ ఆర్థిక సహాయం అందజేశారు.శనివారం మృతుని దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ శివర్ల నగేష్‌యాదవ్,సభ్యులు మల్లేష్ యాదవ్,రవి,బొడ్డు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మృగశిర కార్తె

**-వ్యవసాయ పనులను ప్రారంభించిన రైతులు**

**-జోరుగా చేపల విక్రయాలు**

పరకాల, జూన్ 8, ప్రభాతవార్త

పరకాల డివిజన్‌లోని ప్రజలు మృగశిర కార్తెను ఘనంగా నిర్వహించారు. తొలకరి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు తమ పొలాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పండుగ వేళ చేపలకు డిమాండ్ పెరిగింది. ఈ రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తున్నది. దీంతో పలు గ్రామాల్లో చెరువుల్లో పడుతుండగానే అక్కడికే వెళ్లి కొనుగోలు చేశారు. వేసవి కాలం ముగుస్తుందనగా వాతావరణంలో మార్పులకు అనుగుణంగా రోగాల బారిన పడకుండా చేపలను భుజించడం ఆనవాయితీగా వస్తోంది. శనివారం మృగశిర కార్తెతో పరకాల పట్టణంలో చేపల విక్రయాలు జోరుగా సాగాయి. సాధారణంగా కిలో రూ.100 నుండి 120 వరకు పలికే చేపల ధరలు మృగశిర కార్తె రాకతో రెట్టింపు ధరలకు విక్రయాలు జరిపారు. బొచ్చె, రవ్వ, చందమామ, కొర్రమీను వంటి చేపలను విక్రయాలు జరిపారు. మృగశిర కార్తె రోజున తప్పకుండా చేపలు తినాలన్న ఆనవాయితీ ఉండటంతో ప్రజలు ధరలను భేఖాతరు చేస్తూ చేపలను కొనుగోలు చేశారు. దీంతో స్థానికంగా చేపల మార్కెట్ పూర్తి రద్దీగా కనిపించింది.

**ఆకాశాన్నంటిని చేపల ధరలు...**



మృగశిర కార్తె పర్వదినం రోజు చేపలు తినే ఆనవాయితీ ఉండటంతో ఇదే అదునుగా భావించిన చేపల వ్యాపారులు ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా చేపల ధరలు పెంచి విక్రయాలు కొనసాగించారు. దీంతో వినియోగదారులు చేపల ధరలు విని కళ్లు తేలేశారు. మార్కెట్‌లో చేపల కొర్రమట్టలకు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు పలుకగా, సాధారణ చేపలు రూ.150 నుంచి 300 వరకు పలికాయి. గత్యంతరం లేక ఎంత ధర చెబితే అంత ధర పెట్టి కొనుగోలు చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కారం

**-జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్**

మహబూబాబాద్, ప్రభాతవార్త



జాతీయ లోక్ అదాలత్ ద్వారా అనేక ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం చేసుకోవచ్చని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతిమార్గంలోనే నడువాలని క్షనికావేశానికి లోను కావొద్దన్నారు. ఆవేశంలో చేసిన తప్పు జీవితంతం బాధపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రశాంత జీవితాన్ని గడుపాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ లోక్‌అదాలత్‌లో ఇరువర్గాల ఒప్పందాల మేరకే కేసులు పరిష్కారం చేశామన్నారు. జిల్లా కోర్టులో 9కేసులు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో 470, అధనపు జూనియర్ సివిల్ కోర్టులో 691కేసులు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అధనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ పెండ్యాల దేవెందర్, సిఐలు, ఎస్సైలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన విజ్ఞాన భాండాగారం

**-మొబైల్ ఫోన్లకు దూరంగా ఉందాం**

**-పాఠకులకు అందుబాటులో నల్లబెల్లి గ్రంథాలయం**

**-విజ్ఞానాన్ని పెంపొందించుకుందాం సంపూర్ణ ఆరోగ్యంగా జీవిద్దాం**

నల్లబెల్లి, ప్రభాతవార్త





ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్లకు అలవాటుపడి దినపత్రికలు, మానవ మేధోశక్తికి పదును పెట్టే పుస్తకాలను గ్రంథాలను చదవకుండా దూరంగా ఉంటున్నాం. తరుచూ మొబైల్ ఫోన్‌లో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ తదితర అంశాలను చూస్తూ కాలం గడిపి కంటి చూపు దెబ్బ తినేలా అనారోగ్యం పాలవుతున్నాం. ఈ నేపథ్యంలో ప్రభుత్వపరంగా ఉన్నటు వంటి విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను సద్వినియోగ పరుచుకుంటే ఈ అనారోగ్య సమస్యలకు స్వస్తి చెప్పవచ్చని పలువురు మేధావులు విద్యావంతులు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని దాదాపు మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఇటీవల సర్వాంగ సుందరంగా ముస్తాబవడంతో పాటు పాఠకులకు ఆకర్షించుకునే విధంగా అనేక రకాల సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మానవాళి మేతో శక్తికి పదునుపెట్టే ప్రముఖులు రాసిన అనేక గ్రంథాలు పుస్తకాలతో పాటు దినపత్రికలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రస్తుత వేగమైన ప్రపంచంలో మొబైల్ ఫోన్‌లకి అలవాటుపడి ప్రతి వ్యక్తి ఈ గ్రంథాలయాలకు దూరంగా ఉంటున్నాడు. దీంతో అనారోగ్యం పాలై కంటిచూపు క్షీణించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. తాను ఏ స్థితిలో ఉన్నాను అనే విషయాన్ని మరిచిపోయి మొబైల్ ఫోన్లకు అలవాటుపడి గంటల తరబడి సమయాన్ని వెచ్చిస్తున్నాడు. దీంతో అనేక రకాల అనారోగ్య సమస్యలతో పాటు ఇతరాత్ర సమస్యలకు లోనై ఒత్తిళ్లకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలకు పూర్తిగా స్వస్తి చెప్పాలంటే రోజు ఒక గంట పాటు ప్రశాంతమైన వాతావరణం ఆహ్లాదకరమైన విశాల ప్రాంగణమైన గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేసినట్లయితే ఓ పక్క అపారం మోతో సంపత్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి మనకు మనమే బాటలు వేసుకునే వాళ్ళం అవుతామని పలువురు మేధావులు విద్యావంతులు వైద్యులు సూచనలు చేస్తున్నారు. ప్రపంచ విషయాలు సైతం వచ్చే పాటకుల మధ్య చర్చించుకోవడం స్నేహ సంబంధాలను మెరుగుపరుచుకోవడం లాంటి కార్యక్రమాలకు గ్రంథాలయాలు దోహదపడుతాయి. ఇటీవల ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధి కోసం నిధులను విడుదల చేసి గ్రంథాలయ భవనాలను సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అనేక సౌకర్యాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి వ్యక్తి సద్వినియోగపరుచుకొని గ్రంథాలయాలను వినియోగించుకోవాలని అదేవిధంగా ప్రశాంత జీవనం కొనసాగించాలని పలువురు మేధావులు విద్యావంతులు పేర్కొంటున్నారు.

# రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీ రావు మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం రామో జీరావు పార్థివదేహాన్ని కడియం శ్రీహరి సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్షర యోధుడు, పత్రికా రంగానికి నూతన ఒరవడిని సృష్టించిన గొప్ప మహానుభావుడు రామోజీరావు లాంటి వ్యక్తి ఇక మన మధ్య లేదు అనే విషయం చెప్పడానికే చాలా బాధగా ఉందని అన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఎదిగిన గొప్ప దార్శినికుడు రామోజీరావు అని తెలిపారు. మీడియా రంగంలో, సినిమా రంగంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని, రామోజీరావును కోల్పోవడం దేశానికి తీరని లోటు అని తెలిపారు.

# మరణంలోను వీడని బంధం

**-తమను మందలించారని ఇద్దరు మహిళా ప్రేమికులు ఆత్మహత్యాయత్నం, ఒకరి మృతి, మరోకరి పరిస్థితి విషమం**

కురవి, ప్రభాతవార్త



ఇద్దరు మహిళలు ప్రేమించుకున్నారని ఇది చట్టం దృష్టిలో నేరం అని ఇరు పెద్దమనుషులు మందలించడంతో ఇద్దరు మహిళలు ఆత్మహత్యకు పాల్పడ్డ విషాదకర సంఘటన కురవి మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని మొద్దుగలగూడెం గ్రామానికి చెందిన ఉమ, గార్ల మండలానికి చెందిన మరో యువతితో ఇన్‌స్టాగ్రాంలో పరిచయం కాగా గత నాలుగేండ్లుగా స్నేహితురాళ్లుగా చలమాణి అవుతన్నారు. ఈ స్నేహం కాస్తా ప్రేమగా మారడంతో ఇటీవల కాలంలో ఇద్దరు కలసి హైద్రాబాద్‌లో మకాం పెట్టి సహజీవనం చేస్తున్నారు. గమనించిన ఇరు వర్గాల పెద్దలు వారిపై కురవి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పోలీస్ వారు వారి ఇద్దరిని మండలానికి రప్పించి మీరు ఇలా చేయడం తప్పు అని ఇది విరుద్ధమని కౌన్సిలింగ్ ఇచ్చి ఎవరి ఇంటికి వారిని పంపించారు. దీంతో వారు ఒకర్ని విడిచి ఒకరు ఉండలేక ఇద్దరం ఒకేసారి చద్దామని అనుకొని పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిలో ఉమ మృతి చేందగా, ఇంకో యువతి పరిస్థితి విషమంగా ఉంది.. దీంతో వారి ఇరువురి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# లాభాల వాటా 35 శాతం చెల్లించాలి

భూపాలపల్లి, ', ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం ప్రకటించి అందజేయాలని ఆ సంస్థ సీఎండీ ఎన్ బలరాంను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ కోరారు. ఈ మేరకు సీఎండీని కలసి వినతి పత్రం అంద జేశారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు మాసాలు గడుస్తున్నా ఇప్పటి వరకు సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను ప్రకటించలేదని, ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకోని కార్మిక సంఘంగా ప్రశ్నించలేదన్నారు. 2022=23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 33 వేల కోట్ల టర్నోవర్ చేసి 2222 కోట్ల లాభాలు వచ్చాయని అందులో 32 శాతం అనగా 711.18 కోట్లు వాటాను చెల్లించటం జరిగిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా అందుకు గాను 37 వేల కోట్ల టర్నోవర్ సాధించిందని వెల్లడించారు. గతంలో మాదిరి కాకుండా 35 శాతం వాటాను కార్మికులకు అందజేయాలని జనక్‌ప్రసాద్ కోరారు.

# అక్షర యోధుడు రామోజికి ఐజేయు అశ్రునివాళి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఈనాడు, ఈటీవీ మీడియా సంస్థల అధినేత రామోజీరావుకు వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రామోజిరావు చిత్రపటానికి వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు వితులకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల స్థానపతో మీడియా రంగంలో విప్లవం సృష్టించి, సమాజంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కైవసం చేసుకున్న ఆ సంస్థ అధినేత రామోజిరావు మరణం మీడియా రంగానికే కాకుండా యావత్తు సమాజానికే తీరని లోటుగా భావిస్తున్నామని ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని, నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తూ ఆయన ఎందరికో స్ఫూర్తినిచ్చారన్నారు. ముఖ్యంగా తెలుగు దినపత్రికల విస్త రణకు నూతన త్వానికి ఆధ్యులు రామోజిరావు అన్నారు. తెలుగు బాషా సమున్నతికి తెలుగు జర్నలిజం ద్వారా కృషి చేసిన కృషి వలుడిని కోల్పోవడం బాదాకరం. రామోజీరావు మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, నాయకులు గోకారపు శ్యామ్, విష్ణు, వర్ధన్, వలిశెట్టి సుధాకర్, ప్రశాంత్‌తో పాటు ఈనాడు, ఈటీవీ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అందరి బాధ్యత

## బాల బాట జిల్లా కోఆర్డినేటర్ మామిడి పరంధాములు



పెన్‌పహాడ్, 8జూన్,(ప్రభాతవార్త): మండల కేంద్రంలోని అన్ని గ్రామాల విద్యార్థిని,విద్యార్థులు ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బాల బాట కోఆర్డినేటర్ మామిడి పరంధాములు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి ప్రభుత్వ బడుల్లో గుణాత్మక విద్యను పొందాలని, బడిఈడు పిల్లలను బడిలో అత్యధిక సంఖ్యలో చేర్పించాల్సిన బాధ్యత గ్రామంలో ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలపైఉందని తెలిపారు.గ్రామంలోని విద్యార్థులకు మంచి విద్యను పొందేలా కృషి చేయాలని,గ్రామ ప్రజల,పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే సామాజిక బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో సిద్ధమవుతున్న బదిలీల జాబితా

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 60 నుంచి 100 మంది వరకు బదిలీ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని తెలుస్తోంది.

### యేళ్ళుగా ఒకే చోట ఉద్యోగులు

పూర్తి స్థాయిలో బదిలీలు లేక యేళ్ళుగా ఒకే చోట ఉద్యోగాలు చేస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. సొంత జిల్లాలు, కుటుంబాలకు దూరంగా ఉంటూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులంతా బదిలీల కొరకు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్ళిన వారంతా తిరిగి నల్లగొండ జిల్లాకు వచ్చేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపై వచ్చిన వారే. ఈ క్రమంలో పాలన సజావుగా సాగాలంటే దూర ప్రాంతాల వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

### రెవెన్యూ ఉద్యోగుల్లో టెన్షన్

ఎన్నికల కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో పూర్తిగా బదిలీలు సాగే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు రిటర్నింగ్ అధికారులుగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఉన్నారు. డిప్యూటీ తహసిల్దార్లు, తహసిల్దార్లు, ఆర్డీవో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆపై ఆఫీసర్లకు బదిలీ జరిగే అవకాశం ఉంది. దీంతో జిల్లా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా, సూర్యాపేట జిల్లా, ఉమ్మడి మహబూబ్‌నగర్, జనగామ, హైదరాబాద్, రంగారెడ్డి, తదితర జిల్లాలకు బదిలీపై వెళ్ళిన రెవెన్యూ అధికారులు తిరిగి తమ స్థానాల కొరకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పైరవీల ప్రభావంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొందరు టెన్షన్ పడుతున్నారు. మారుమూల మండలాలతో పాటు ఇతర జిల్లాలకు కలెక్టరేట్‌లో ఆయా సెక్షన్ల ఇంచార్జీలుగా, ఆర్డీవో, ఇతర రెవెన్యూ కార్యాలయాల్లో సూపరింటెండెంట్లు పోస్టులకు బదిలీ చేస్తారనే గుబులుతో ఉన్నారు. కొందరు నల్లొండ కలెక్టరేట్‌తో పాటు ఇతర కార్యాలయాల్లో కీలక శాఖల్లోను ఏళ్ళుగా తిష్టవేసి పనిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినప్పటికి సీట్లు వదలడం లేదు. ఇక కొందరు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని కోరుకున్న చోట కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి అధికారులకు బదిలీలు ఉండాలని సహచర ఉద్యోగులే కోరుతున్నారు.

### ఇతర శాఖల్లోనూ...

రెవెన్యూతో పాటు సాధారణ పరిపాలన, విద్య, వైద్యం, మున్సిపల్, గ్రామపంచాయతీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సాగునీటి, వ్యవసాయ, ట్రెజరీ, సహకార, పశు సంవర్థక, పౌరసరఫరాల, సంక్షేమ శాఖలతో పాటు ఇతర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు బదిలీలు ఉండనున్నాయి. దీంతో జిల్లా పరిధితో పాటు జోన్, మల్టీ జోన్ పడుతున్నారు. మరోవైపు కొందరు అనారోగ్యం, ప్రత్యేక పరిస్థితుల్లోను, బదిలీల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరతున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందోనని అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.

### పోస్టింగ్ కొరకు పైరవీలు

పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు పోస్టింగ్‌ల కొరకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేస్తున్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎస్సై, సీఐ, డీఎస్పీ వరకు ఎన్నికల సమయంలో చాలా మంది బదిలీపై వచ్చారు. అదే సమయంలో జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులు ఇతర జిల్లాలకు వెళ్ళారు. కొందరు పోలీసు అధికారులు జిల్లాలోనే ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. వారంతా మళ్ళీ తమ పోస్టుల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొందరు పోలీసు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు, తమ బంధువులు తెలిసిన వారితో పోస్టింగ్‌ల కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సు మేరకు ప్రాధాన్యత ఇవ్వడంతో కొందరికి పోస్టింగ్‌లు దక్కాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులోను అదే సిఫార్సుల పద్దతి కొనసాగుతుందా .. లేదా అన్న విషయాలను పరిగణలోకి తీసుకుని ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పోలీసు శాఖతో పాటు ఎక్సైజ్, ఆర్‌టీఏ, ఫైర్, ఫారెస్టు వంటి యూనిఫాం సర్వీసులో ఉన్న అధికారులు సైతం మంచి పోస్టింగ్ కొరకు పైరవీలు చేసుకుంటున్నారు.

# తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఊరూరా చెరువుల పండుగ

## నాడు ఎండిన చెరువులు..నేడు నిండు కుండల్లా చెరువులు..

## నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఊరూరా చెరువుల పండుగ అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురుమర్తిలో జరిగిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా గ్రామంలో పెద్దఎత్తున మహిళలు బతుకమ్మలు, బోనాలతో, సాంప్రదాయక నృత్యాలు, ఆటాపాటలు, డప్పుచప్పుళ్లతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కురుమర్తి పెద్దచెరువు వద్ద స్థానిక సర్పంచి గుర్రం సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ది వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తోందని, పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు వివరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తోందన్నారు. 'నాడు ఎండిపోయిన చెరువులు.. నేడు నిండు కుండల్లా చెరువులు ఉన్నాయని, నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ చిన్నాభిన్నం కాగా నేడు సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునరుజ్జీవం పొందాయని కొనియాడారు. అందుకే మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శంగా నిలిచి అమృత్ సరోవర్‌గా దేశ వ్యాప్తంగా అమలవుతోందని ఎమ్మెల్యే చిరుమర్తి వెల్లడించారు.

భారతదేశంలో కొన్నిచోట్ల భూగర్భ జలాలు అడుగంటుక పోతున్నప్పటికి తెలంగాణలో మాత్రం చెరువులు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయ న్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో చేప, రొయ్య పిల్లల పెంపకాన్ని చేపట్టి, వాటిపై హక్కులను మత్స్యకారులకే కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చెర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పోగుల నర్సింహ, కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, కట్టంగూర్ ఎస్ఐ డి.రాజు, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్,ఎపియం చౌగోని వినోద్,ఎపిఓ కడియం రాంమోహన్, కురుమర్తి సర్పంచి గుర్రం సైదులు, ఎంపిటిసి బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్,పొడిచేటి సైదులు,వల్లా శ్రీనివాస్, వల్లా తులశయ్య, చొప్పరి సైదులు, ఇం ద్రకంటి వీరేశం, విజయ్‌కుమార్,వంగూరి రాములు, బైరవోని ఉపేందర్, పెద్దఎత్తున మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు హుజూర్‌నగర్‌కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక

## ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, విద్యుత్ అధికారులతో సమీక్ష

## మోడల్ హౌసింగ్ కాలనీ పనులు పరిశీలన

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం హుజూర్‌నగర్‌కు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదట 2 గం. లకు మఠంపల్లిలో జరిగే ఒక వివాహ వేడుకలో పాలొ ్గన్న అనంతరం మధ్యాహ్నం 3 గం.లకు మంత్రి క్యాంప్ కార్యాల యంలో ఆయన ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతర ం 5 గం.లకు హుజూర్‌నగర్ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద నిర్మించి మరమ ్మతులు జరుగుతున్న 2,600 మోడల్ కాలనీ ఇండ్ల పనులు మ ంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలిస్తారు. ఈ నెల 10న మదా ్యహ్నా ం 12 గం.లకు సోమవారం కో దాడలో పాదిఖానా నిర్మాణ స్థల పరిశీలన, అనంతరం 2 గం.లకు పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్‌నగర్, కోదాడ, పాలేరు నియోజక వర్గాల్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌పై నీటిపారుదలశాఖ ఉన ్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

# పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



భువనగిరి ప్రభాతవార్త:

నేడు జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష జరుగుతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే శనివారం భువనగిరిలోని జాగృతి డిగ్రీ కాలేజ్, మదర్ థెరిసా హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శి ంచి వసతులను, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్నిఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## ఎంపిపి జెల్లా,జడ్పీటిసి బలరామ్

కట్టంగూర్, జూన్ 8,(ప్రభాతవార్త

బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం కట్టంగూర్ మండలకేంద్రం, ముత్యాలమ్మగూడెం ఆవాసాల పరిధిలో జడ్పీహైస్కూల్ కట్టంగూర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని వేరే ్వరుగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించనందుకు ఉపాధ్యాయులను వారు అభినందించారు. హైస్కూల్ జీహెచ్ఎం అంబటి అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని గుర్తు చేశారు. ఈఏడాది పాఠశాలలో100% నమోదు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మండలస్థాయి ప్రజా ప్రతి ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు సంపూర్ణ సహకారాన్ని అందించి 100% నమోదు సాధించడానికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఏ.గఫూర్, చిన్ని శ్రీనివాస్,చంద్రయ్య, అబ్బగోని రాజేందర్, కసిరెడ్డి నరసింహారెడ్డి, చిన్ని శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం

**నడిగూడెం,జూన్08, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా బదిలీలు, పదోన్నతులపై ఎదురుచూస్తున్నారు. మల్టీజోన్ 1, మల్టీజోన్ 2లో ఈ నెల 30 లోపు బదిలీల పదోన్నతుల ప్రక్రియను పూర్తి గావించేందుకు ప్రభుత్వం షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో ఉపాధ్యాయులు హర్షం ప్రకటిస్తున్నారు. బదిలీల పదోన్నతుల ప్రక్రియ 2023 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కోర్టు కేసుల కారణంగా జాప్యం జరుగుతూ వచ్చింది. శాసనసభ ఎన్నికల ముందు బదిలీలు, పదోన్నతులు చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో శనివారం అందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం అయింది. మల్టీజోన్ 1లో శనివారం సీనియార్టీల జాబితా, ఖాళీల సంఖ్యను ప్రకటించారు. ఈ నెల 10న సీనియార్టీపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 12న తుది సీనియార్టీ జాబితా విడుదల చేస్తారు. 13న వెబ్ ఆప్షన్‌లు, పదోన్నతుల ఉత్తర్వులు ఇస్తారు. 17న ఎస్‌జీటీ ఉపాధ్యాయుల ఖాళీలను ప్రకటిస్తారు. 18న సీనియార్టీ జాబితా ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. 21న బదిలీల ఉత్తర్వులు అందజేస్తారు. మల్టీజోన్ 2లో శనివారం స్కూల్ అసిస్టెంట్‌ల సీనియార్టీ లిస్టును ప్రకటించారు. 9న అభ్యంతరాలను స్వీకరించి, 10న వెబ్ ఆప్షన్‌లు ఇస్తారు. 12,13న పదోన్నతుల తరువాత ఖాళీలను ప్రకటిస్తారు. 14న సీనియార్టీ జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 15న స్కూల్ అసిస్టెంట్‌లకు ఆన్‌లైన్‌లో పదోన్నతుల ఉత్తర్వులు ఇస్తారు. 16న ఎస్‌జీటీల ఫైనల్ సీనియార్టీ లిస్టును ప్రకటిస్తారు. 18న స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీల ఉత్తర్వులను అందజేస్తారు. ఈ నెల 20న బదిలీల తరువాత మిగిలిన ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలను ప్రకటిస్తారు. 21న ఫైనల్ సీనియార్టీ జాబితా స్కూల్ అసిస్టెంట్‌లది వెల్లడిస్తారు. అదే రోజు ఎస్‌జీటీల పదోన్నతులు కల్పిస్తారు. 25న ఎస్‌జీటీలకు బదిలీ ఉత్తర్వులను అందజేసి 29,30న అన్ని స్థాయిల ఎస్‌జీటీల బదిలీల ఉత్తర్వులు ఇస్తారు. ఈ నెల 30లోపు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి గావించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# కేసుల పరిష్కారంతో గ్రామాలలో శాంతిభద్రతలు



**కోదాడ ప్రభాతవార్త:**

సంవత్సరాల తరబడి చిన్నపాటి ఘర్షణలపై కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అలదాలత్‌లలో రాజీపడి కేసులవు పరిష్కరించుకుంటే గ్రామాలలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉంటాయని కోదాడ మున్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజ మార్గమని ఆయన అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజీ పడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల గ్రామాలలో శాంతిభద్రతలు మెరుగుపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులలో ఉన్న 3,847 కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కారం చేసారు. 16,87,920 జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీహెచ్.సత్యనారాయణ, బార్ అసోసియేసన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్ పాషా, దావీదు, ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్, నాగుల్ పాషా, కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**మునగాల ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని ప్రధానో పాధ్యాయులు ఎం.రామ్మోహన్ అన్నారు. శనివరాం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను బడిలే చేర్పించడం బాల కార్మికులను బడిలో చేర్పించడం ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న సౌక ర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రభుత్వము అందిస్తున్న ఉచిత యూనిఫామ్ ఉచిత పుస్తకములు, నోట్ పుస్తకములు వినూత్న బోధనపద్ధతుల ద్వారా చేస్తున్న బోధనా కార్యక్రమాలను వివరిస్తూ, నైపుణ్యము కలిగిన ఉపాధ్యాయులచే బోధన అభ్యసన ప్రక్రియ జరుగు తుందని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడగలరని ప్రతి ఒక్కరికి వివరిస్తూ బడిబాట కార్యక్రమం కొనసాగించారు. జూన్ 12న పాఠశాలల పున: ప్రారంభం రోజున ఉచిత



పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు యూనిఫాంలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు, టి.హరిప్రసాద్, ఉపాధ్యాయులు వై.చంద్రజ్యోతి, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

## అక్షర యోధుడు, అసమాన్యుడు రామోజీరావుకు ఘన నివాళి

**అనంతగిరి ప్రభాతవార్త:**

అక్షర యోధుడు, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, సినీ నిర్మాత, పద్మభూషణ్ చెరుకూరి రామోజీరావు లేని లోటు తీరనిదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ అసామాన్య విజయాలు సాధించి పలువురికి ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కోదాడలో ఈనాడు పాత్రికేయునిగా సేవలు అందించానని తెలిపారు. మాలాంటి ఎందరికో స్ఫూర్తినిచ్చిన ఆ మహనీయుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకురాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## గేట్ వే క్రికెట్ లీగ్ 2024 ప్రారంభం

**కోదాడ ప్రభాతవార్త:**



కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్ వే క్రికెట్ లీగ్ 2024 పోటీలను స్థానిక కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం పట్టణ సీఐ రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదల కోసం ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రికెట్ కేవలం ఆట కాదు ఇది మనల్ని బంధించి, హద్దులు దాటి, అందరిని ఒకే వేదికపై తీసుకువస్తుందన్నారు. గేట్ వే క్రికెట్ లీగ్ ఈ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌కు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నారులు పెద్దలు కలిసి ఆడే ఒక క్రీడా అని అన్నారు. యువ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వారి కలలను సాకారం చేసుకోవడానికి కోదాడ క్రికెట్ అకాడమీ ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుందన్నారు. కోదాడ క్రికెట్ అకాడమీ క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచ్ సిద్దిక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, శ్రీలత, మీరా, ఖాజా మియా, రాజు, జబ్బార్, బుల్లయ్య, రిజ్వానా, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, అకాడమీ నిర్వాహకులు, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## బడిబాట ర్యాలీ

**నడిగూడెం,జూన్08, ప్రభాతవార్త :**




మండలంలోని కొత్త చాకిరాల గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట నిర్వహించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీఆర్పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ కాలువల మరమ్మత్తులు చేపట్టాలి

**నడిగూడెం,జూన్08, ప్రభాతవార్త :**

వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని మేజర్ కాలువల మరమ్మత్తులు చేపట్టి నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. 13బీ కొమరబండ మేజర్, 14ఏ కొత్తగూడెం మేజర్, 14బీ పాలారం మేజర్ కాలువలకు మరమ్మత్తులు జరిపించాలని అంటున్నారు. పూడికను, కంపచెట్లను తొలగించి నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలంటున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసే నాటికి పూర్తి స్థాయి మరమ్మత్తులు జరిపించాలని కోరుతున్నారు. ఈ మేజర్‌ల పరిధిలో నడిగూడెం, అనంతగిరి మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు సరఫరా అవుతుంది. అధ్వానంగా ఉండడంతో నిర్ధేశించిన ఎకరాలకు నీరు అందక బీడులుగా ఉంటున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ బావులు, బోర్ల మీద ఆదారపడి పంటలను సాగు చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి మేజర్ కాలువల మరమ్మత్తులు జరిపించి నిర్ధేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## నగదు బదిలీ చేయాలి

**నడిగూడెం,జూన్08, ప్రభాతవార్త :** సబ్సిడీపై గొర్రెలు, మేకలు పంపిణీ చేసేందుకు గాను రెండవ విడతగా గొర్రెల కాపరులు డీడీలు తీసి నెలలు గడుస్తున్నా నేటికి గొర్రెలను పంపిణీ చేయలేదని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. డీడీలు వాపస్ ఇవ్వకుండా నగదు బదిలీ చేయాలని గొర్రెలను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. భారీగా అవకతవకలు జరగడంతో పథకం నీరు గారిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో గొర్రెల కాపరులు తీసిన డీడీలు వాపస్ ఇస్తామని అదికారులు పేర్కొనడం సరైంది కాదని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గొర్రెలు పంపిణీ చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రెండవ విడత గొర్రెలకు డీడీలు తీసి ఏండ్లు గడిచినా అధికారులు పట్టించుకోకుండా ప్రస్తుతం డీడీలు వాపస్ ఇస్తామని అనడం సరైంది కాదని అన్నారు. నగదు బదిలీ చేపట్టాలని గొర్రెల పంపిణీ జరగాలని కోరారు.

## నేడు మునగాలో విద్యుత్ అంతరాయం

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల కేంద్రంలో విద్యుతంత్రయం ఉన్నట్లు ఏఈ వికాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల మధ్య 33/11కేవీ మునగాల సబ్ స్టేషన్ నందు మునగాల ఇండస్ట్రియల్ ఫీడర్ పై మరమ్మత్తుల కారణంగా విద్యుత్ ఒతరాయం కలగనున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ప్రజలు గమనించాలని కోరారు.

# ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



*మిర్యాలగూడ, జూన్ 8 ప్రభాతవార్త*

ప్రభుత్వ బడులను ప్రజలు విద్యార్థులు అదరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కోరారు. శనివారం మిర్యాలగూడలో బడిబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటువిద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందన్నారు.అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించిందని, అమ్మ కమిటీలు ఉపాధ్యాయులు విద్యార్థులనుపెద్ద సంఖ్యలో చేర్పించి వారి భవిష్యత్ తీర్చిదిద్దాలని అకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే: మిర్యాలగూడ పట్టణంలోని బకాల్‌వాడ పాఠశాలలో 10/10 జిపి సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభినందించి అనంతరం కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లీగల లిటరసీ క్లబ్ ఇంచార్జి కస్తూరి ప్రభాకర్ 9 అపైన గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్,ప్రధానోపాధ్యాయులు కరుణ ాకం ‘రెడ్డి,ఉపాధ్యాయ బృందం పద్మావతి, నాగరాణి, సైదమ్మ, యాదగిరిరెడ్డి, అనిల్‌కుమార్, రహీం, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,తలకొల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల జీవన ప్రమాణాల మెరుగుదలకు సహకరించండి

## -ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ కో-కన్వీనర్ ఇరుగు మధు

*మిర్యాలగూడ, జూన్ 8 ప్రభాతవార్త*

సామాజికంగా, అర్థికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన ఎస్సీల జీవన ప్రమాణాల మెరుగుదలకు సహకరించాలని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్‌కో-కన్వీనర్ ఇరుగు మధు అన్నారు. ఈ మేరకు శనివారం అంబేద్కర్ ప్రజాప్రగతిభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్‌కు విజ్ఞప్తి చేశారు. మర్యాదపూర్వకంగా జరిగిన భేటిలో సామాజిక అసమానతలు తొలగించేందుకు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ ఉప ప్రణాళికఅమలు చేస్తూ, స్వయం ఉపాధి రంగాలకు ఎస్సీలకు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలాందించడంతో పాటు, ప్రత్యేక వైకుంఠదామాలు, ఎస్సీకాలనీలు,అవాస ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు అందించడంతో పాటు, సామాజిక భవనాల నిర్మాణాలు, దేశి విద్యారుణాలు అందించాలన్నారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తమ సామాజికవర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉందని, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలన్నారు.అదే విధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. అయన వెంట నాయకులు రాయదాస్ మంతెనలున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య,మెరుగైన సదుపాయాలు

*మోతె,8జూన్,ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన సదుపాయాలు అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అనంతుల వెంకన్న అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు స్కూల్ యూనిఫాం,మద్యాహ్న భోజనం వంటి ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింహాద్రి,విజయలక్ష్మి,వివో కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు ఘన నివాళి

*మిర్యాలగూడ, జూన్ 8 ప్రభాతవార్త*



ఈనాడు గ్రూప్ సంస్థ చైర్మన్ రామోజీరావు మృతి తీరని లోటని టిడిపి క్రమశిక్షణ పార్టీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.పట్టణంలోని టిడిపి, బిఅర్ఎస్ కార్యాలయాలు, జర్నలిస్టుల అధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామోజీరావు జీవితాన్ని యువత అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోజర్నలిస్టులు హామీదొద్దీన్, మహ్మద్ అస్లాం, నాగయ్య, రాంప్రసాద్, రంగా శ్రీనివాస్, మట్టయ్య, నాగేందర్, బిఅర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ప్రచారకార్యదర్శి గోపాలకృష్ణ, జయరాజ్, ఏచూరి అనంతరాములు,నసీరోద్దీన్‌బాబా, చవల వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, సత్యనారాయణ, శంకర్‌రావు, ప్రభాకర్, గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల జూన్ 8 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్‌లో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ కింద 11 కెవి లైన్ విద్యుత్ స ్జంభాలు మార్పుపనులు చేపడుతున్నందున ఈనెల 9న ఆదివారం ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 1గం. వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ కోరారు.

# రైతులకు దుకాణాదారులు నాణ్యమైన విత్తనములను అమ్మకం చేయాలి

*మేళ్లచెరువు జూన్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన మండల స్థాయి ఎరువుల, పురుగు మందుల, విత్తనముల దుకాణాదారుల డీలర్ల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులకు అధిక పంట దిగుబడి వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలను అమ్మకం చేయాలని, వెంటనే రైతులకు బిల్లు లు ఇవ్వాలని కోరారు. రైతుకు సంబంధించిన పెట్టుబడులు, ఖరు ్చలు మొత్తం కూడా పంట దిగుబడిపై అధారపడి ఉన్నందున రైతులకు నాణ్యమైన గుర్తింపు పొం దిన కంపెనీల విత్తనములను సరఫరా చేసి వ్యవసాయాభివృద్ధికి దుకాణ దారులు, డీలర్లు సహకరించాలన్నారు. ప్రతి నిత్యం స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, బిల్లు పుస్తకములు, అన్ని రకాల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాలల్లో వ్యవసాయ శాఖ నుండి అనుమతి పొందిన లైసెన్ ్స డీలర్లు, దుకాణదారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. .

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

*మేళ్లచెరువు జూన్ 8 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్స వం, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చారు ్యలు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మల్లన్న గెలుపు పట్ల సిపిఎస్ ఉద్యోగుల హర్షం

*మిర్యాలగూడ, జూన్ 8 ప్రభాతవార్త*



నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్న విజయంపట్ల తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్తకార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓట్‌ఫర్ ఓపిఎస్ నినాదంతో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయ కుటుంబాలు మల్లన్న గెలుపుకు కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు లక్షల 50వేల సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయ కుటుంబాల అకాంక్ష సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

# నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధరణను ఓర్వలేక దుష్ప్రచారాలు

## మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి

నూతనకల్,8జూన్,ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలో శాసన సభ్యులు మందుల సామేల్ ఆధరణ రోజు రోజుకూ పెరుగుతుండటంతో ఓర్వలేక ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అనేక దుష్ప్రచారాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక మెజార్టీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో కూడా తుంగుతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారి ఆధరణను ఓర్వలేకే అనేక దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు.జాజిరెడ్డిగూడెం,వంగమర్తి నుండి ఇసుక రవానా చేస్తున్నారనేది అవాస్తమని,అక్కడి నుండ ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్,ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడినుండి తీసుకెళుతుండటం వాస్తవమని,అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యేపై వారి ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు.ఇటు నియోజక`వర్గంలో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎమ్మెల్యేపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తగదని ఇకనైనా నిజా నిజాలు తెలుసుకుని మా ట్లాడాలని,లేనట్లయితే వారి అభి మానులుగా మేము ఊరుకో బోమని,ఎమ్మెల్యేపై దుష్ప్రచారాలు చేస్తున్నవారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,జటంగి గణేష్ యా దవ్ ,జ హంగీర్,మురళి,సాయి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## రామోజీ మరణం తెలుగు సమాజానికి తీరనిలోటు

### -సంతాప లేఖ విడుదల చచేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్

రాజాపేట ప్రభాతవార్త:

మీడియా సంస్థల అధినేత, సినీ నిర్మాత, వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రామోజీ కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పత్రికను ప్రజల ముందుకు తీసుకువచ్చిన లెజెండరీ అన్నారు. తనకంటూ చరిత్రలో కొన్ని పేజీలు రాసుకొని ఎన్నో సంస్థలు నెలకొల్పి అందులో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహా మనిషి అన్నారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రామోజీ అస్తమయం తెలుగు జాతికి తీరనిలోటు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం తెలుగు జాతికి తీరని లోటని ఆత్మకూరు మండల టీయుడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్షుడు నోముల నర్సిరెడ్డి, అఖిలపక్ష నాయకులు అన్నారు. రామోజీ రావు మృతికి సంతాపంగా ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం టీయుడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు, అఖిలపక్ష నాయకులు పాఠకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జర్నలిజం, పత్రికా రంగాలలో ఆయన సృష్టించిన ఒరవడులు ఇతరులకు అనుసరణగా మారాయి అని కొనియాడారు. తెలుగు భాష కోసం ఆయన చేసిన కృషి శాశ్వతంగా మిగిలిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వయాస ఇంద్రారెడ్డి, జి.కాశీనాథ్, గజరాజు కాశీనాథ్, పోతగాని మల్లేశం, ఆర్.సత్యనారాయణ, టీయుడబ్ల్యూ(ఐజేయు) మండల నాయకులు ఎ.నరసింహా, ఎన్.యాదిరెడ్డి, సిహెచ్.శ్రీనివాస్, గోవర్ధన్, శివ, నరేందర్, వై.మహేష్, పాఠకులు, ఏం.నరసయ్య, వి.సోమయ్య, బి.శేఖర్, పద్మారెడ్డి, శ్రీనివాస్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలి

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, జూన్ 8 – ప్రభాతవార్త:




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందని అన్నారు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారని, కానీ ప్రభుత్వం కుల గణన చేయకుండాన రిజర్వేషన్ పెంపున పరిగణలోకి తీసుకోకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని చూస్తోందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని, దానికి అనుగుణంగా విధులు కేటాయించాలని కోరారు. బీసీలంతాపార్టీలకు, కులాలకు అతీతంగా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ, సమీర్, మురళి పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో మృగశిర చేపల సందడి

కొత్తగూడెం, జూన్ 8 – ప్రభాతవార్త:

మృగశిర కార్తె ప్రారంభం రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. మృగశిర కార్తీకం( మృగశిర కార్తె) మృగశిర నక్షత్రం ద్వారా సూర్యుని ప్రవేశం, సంచారాన్ని సూచిస్తుంది. ఇది సాధారణంగా ప్రతీ ఏడాది జూన్ 7 లేదా 8 తేదీల్లో వస్తుంది. హిందూ క్యాలెండర్ ప్రకారం మృగశిర కార్తె వర్షాకాలం ప్రారంభ్యానికి సూచిస్తుంది. మృగశిర కార్తె నాడుచేపలు తింటే శ్వాసకోశ రుగ్మతలు నయమవుతాయని లేదా ఉపశమనం కలుగుతుందని నమ్ముతారు. దీంతో శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో తెల్లవారు జాము నుంచే చేపల కోసం బారులు తీరారు. సాధారణ రోజుల కంటే శనివారం నాడు చేపలకు ధర ఎక్కువగానే పలికింది.అయినా సరే ప్రజలు మాత్రం కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చారు. కొత్తగూడెం హెడ్డాఫీస్ సంత, పెద్దబజార్ రైల్వే స్టేషన్ పక్క సందులో, పాల్వంచ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీనమదేవిపల్లి, రుద్రంపూర్‌లోని ప్రధాన సెంటర్లలో చేపల కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు.



## సూర్యాపేట వార్త

## వీధి దీపాల ఏర్పాటుకు సహకారం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 8 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ - మాచవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్‌నందు గత 6 నెలలుగా వీధిదీపాలు లేక అందులో నివసిస్తున్న 30 కుటుంబాల ప్రజలు చీకటిలో ఇబ్బందులు పడుతున్నారు. నివాస గృహాల సమీపంలో పాములు, తేళ్ల వంటి విష కీటకాలతో డబుల్ బెడ్ రూం కాలనీ వాసులు భయాందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న బూరుగడ్డ గ్రామ పూలే - అంబేద్కర్ యూత్ కమిటి స్పందించి డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలోఉన్న అన్ని స్థంభాలకు వీధి దీపాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేసి ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో పొదిల నాగరాజ్, మేరిగ మట్టపల్లి, కందుకూరి నర్సింహా, జొన్నలగడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిద్దాం

### - వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి పిలుపు

కొత్తగూడెం అర్బన్, జూన్ 8 – ప్రభాతవార్త:



ఆలిండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో జీవో 3, జీవో 33రిజర్వేషన్ సాధన కోసం రేవంత్ సర్కార్‌పై ఉవ్వెత్తున ఉద్యమిద్దామని, మన రిజర్వేషన్లు మనకు దక్కే వరకు అలుపెరుగని పోరాటాలు చేద్దామని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి పిలుపునిచ్చారు. ఆలిండియా బంజారా సేవాసంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మా గిరిజన రిజర్వేషన్లను కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్టతవంతంగా అమలు జరపని ఎడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలతో పాటు రిలే దీక్షలను కూడా నిర్వహించడానికి, మిలిటెంట్ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. మా గిరిజనుల సమస్యలను పరిష్కరింపచేయడంలో రేవంత్ సర్కార్ తాత్సారం చేయాలని చూస్తే ఊరుకోబోమని, అదే విధంగా రిజర్వేషన్లు అమలు జరపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ రౌండ్‌టేబల్ సమావేశంలో ఐక్యరాజ్యసమితి సభ్యుడు జోగురాం, టీఎస్‌టీటీఎఫ్ నుంచి ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, హాతీరాం నాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర నాయకులు బస్కి నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, నాగేశ్వరరావు, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు లక్ష్మణ్, యూటీఎఫ్ నుంచి బాలు, పీఆర్‌టీయూ నుంచి సర్కార్, హరి, రాందాస్, ఎల్ఎసేవో నుంచి మోహన్, మంగీలాల్ నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఎస్‌వి హోటల్‌లో వివిధ కుల, సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు. మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ కుల, సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ ధర్నాకు వివిధ రకాల బీసీ కుల సంఘాలు అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్



యాదవ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అతికం లక్ష్మి నారాయణ గౌడ్, అడ్వొకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్, టి.జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, గుండెబోయిన సురేషన యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# తీన్మార్ మల్లన్నకు ఘనంగా సన్మానం

గుండాల (ప్రభాతవార్త):

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం ప్రసాద్ ఘనంగా సన్మానించారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గద్దం ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. మల్లన్న మీద నమ్మకంతో పట్టభద్రులు ఓటు వేశారని, పెద్దల సభలో విద్యార్థుల, నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల మీద గళం విప్పి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు.

# రామోజీరావుకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పాత్రికేయులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఈనాడు అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రామోజీరావు మరణం తెలుగు దిన పత్రికా మీడియా వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న తన పంతం ఒకటే.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేయాలని నిబంధన పాటిస్తూ ప్రతికారంగానికి రామోజీరావు స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఒక మహోన్నత వ్యక్తిని తెలుగు రాష్ట్రాలకు కోల్పోయారని, సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని అక్షర వీరుడు రామోజీరావు ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధికారంలో



ఏ పార్టీ ఉన్న తన పంతం ఒకటే.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేయాలని నిబంధన పాటిస్తూ.. పత్రికరంగానికి రామోజీరావు స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఒక మహోన్నత వ్యక్తిని తెలుగు రాష్ట్రాలు కోల్పోయారని సంతాపం వ్యక్తం చేశారు.

# రాజాపేటలో నారిశక్తి మహిళల సామూహిక పారాయణం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, బీర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్మ, చిన్నం జయ, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

# నేడు నేస్తం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో ఆదివారం శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ ఉత్సవం నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. శనివారం వారు ప్రత్యేక వాహనంలో, కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను ప్రజలకు, ప్రముఖులకు అందజేస్తూ వివరాలు తెలిపారు. 12 సంవత్సరాలపాటు ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుండి రాత్రి వరకు ఎదుర్కోల్లు, కళ్యాణోత్సవం, అన్నప్రసాద కార్యక్రమం, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఉదయం 8 గంటలకు ఉత్సవ విగ్రహములకు ప్రత్యేకంగా పంచామృతాభిషేకములు, అనంతరం స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం, 11:30 నిమిషములకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు భజన



కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా టెంట్లు వేసి ముస్తాబు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో జన్నె గణేష్ జన్మదిన వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జన్న గణేష్ జన్మదిన వేడుకలు శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన జన్న గణేష్‌ను బీర్ల ఐలయ్య శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజాపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజన్ నరేష్, రాజాపేట యాదగిరిగుట్ట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని గణేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. బీర్ల ఐలయ్య సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా జన్నె గణేష్ ఆనందం వ్యక్తం చేశారు.



# రామోజీరావుకు నివాళులు అర్పించిన హరి శంకర్ గౌడ్

ఆలేరు (ప్రభాతవార్త):

అక్షర యోధుడు, పత్రికా రంగానికి నూతన ఒరవడిని సృష్టించిన గొప్ప మహానుభావుడు, పద్మవిభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధా గాని హరి శంకర్ గౌడ్ అన్నారు. గొప్ప విజన్ ఉన్న వ్యక్తి, తెలుగు మీడియా, ఎంటర్‌టైన్మెంట్ ప్రపంచంలో ఆయన తనదైన ముద్ర వేశారు అని, రామోజీరావు స్వయంకృషితో ఎదిగిన వ్యక్తి, ఆయన జీవితం స్ఫూర్తిదాయకం, ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎలా విజయం సాధించాలన్న పాఠాలను రామోజీరావు జీవితం ద్వారా నేర్చుకోవచ్చు.. రామోజీరావు మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ తీరని లోటు అని తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

ఆలేరు (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జనసేన రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ వందకు వందశాతం ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పట్టణ కేంద్రంలో బాణ సంచులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుళ్ళ సిద్దులు, దొంతుల ఎల్లేష్, పల్లె మహేష్, రాయపురం శేఖర్, దొంతుల పవన్ కళ్యాణ్, చిన్న పవన్, బంద్రు చందు, సంగి నాగరాజు, సంగి రంజిత్, సుధాగాని ఎలందర్, జంపాల బాల సాగర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌తో సమాన న్యాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 8 ప్రభాతవార్త

సివిల్, క్రిమినల్ వివాదాల్లో కోరులో చాలా రోజులు పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా, శాంతియుత వాతావరణంలో రాజీ చేసుకోవడం ద్వారా ఇరు వర్గాలకు సమాన న్యాయం దక్కుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం స్థానిక న్యాయస్థానాల్లో జరిగిన మెగా లోక్ అదాలత్ లో నా యవాదులు, కక్షిదారులు, పోలీస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనేక చోట్ల ఆస్తి వివాదాల మూలంగా ప్రజలు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుంటున్నారని తద్వారా తమ భవిష యత్‌ను అంధకారమయం చేసుకుంటున్నారని తెలిపారు. వివాదరహితమైన ఆదర్శ సమాజాన్ని రూపొందించాల్సిన బాధ్యత నేటిపౌరులపై ఉందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ కాకపోవడానికి కక్ష సాధింపు ఆలో చన, పంతాలు, పట్టింపులేకారణమన్నారు. కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరగడం, జైలు జీవితం గడపడం వల్ల తమ జీవితాలతోపాటు పిల్లల బంగారు భవిష్యత్ నాశనమవుతుందనే విషయాన్ని ప్రతి ఒక రు గ్రహించి జాగరూకతతో మెలగాలన్నారు. పిల్లల కొరకు ఆస్తిని సంపాదించాలనే ఆశ, ఆలోచన వల్ల వక్రమార్గాలు ఎంచుకొని కేసుల పాలవడం ద్వారా ఇబ్బందులు పడటం జరుగుతుందన్నారు. ప్రజలు క్షణికావేశాన్ని తగ్గించుకొని ఒక సమస యను సానుకూల ధృక్పథంతో ఆలోచించి సామరస్య పూర్వకంగా పరిష రించుకొని సంతోషంగా అందరితో కలిసి జీవించాలన్నారు. కాగా ఈ లోక్ ఆదాలత్‌లో 506 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసుల్లో కక్షిదారులు రాజీ పడగా వాటిని కొట్టి వేస్తూ న్యాయమూర్తులు తీర్పులు చెప్పారు. వివిధ కేసుల్లో కక్షిదారులు రూ.3,36,500లను జరిమానాల రూపం లో న్యాయస్థానాలకు చెల్లించగా ఆ పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ న్యాయమూర్తులు ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో బీమా కేసులకు సంబం ధించి రూ.85 లక్షలు, మరణించిన కుటుంబాలకు అందించడానికి ఇనూ ్స రెన్స్ కంపెనీలు అంగీకరించగా మరణించిన లోక్ అదాలత్ అవార్డులను ఈ సందర్భంగా అందించారు. అలాగే భూసేకరణ నష్ట



పరిహారం కేసుకు సంబంధించి భూమి యజమానికి రూ.50 లు ఇవ్వడానికి అధికారులు అంగీకరించడంతో బాదితుడికి అనుకూలంగా లోక్ అదాలత్ అవార్డ్‌ను న్యాయమూ ర్తులుఅందించారు.. లోక్ అదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, లోక్ అదాలత్ సభ్యులు ఎం.ఎస్.రాఘవరావు, చనగాని మహేష్, సుంకరి క్రాంతికుమార్, చక్రాల వెంకటేశ్వర్లు, చనగాని యాదగిరి, కొట్టు సురేష్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, తెప్పని శ్రీలక్ష్మి, రామ లక్ష్మారెడ్డి, కమతం నాగారు ్జన, రమణారెడ్డి, సైదాహుస్సేన్, పాషా, శ్రీనునాయక్, వెంకటరెడ్డి, వట్టికూటి అంజయ ్య, మహేష్ నాయక్, హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ ్య, న్యాయ సేవాదికార సంస్థ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

నేరేడుచర్ల జూన్ 8 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని మండల వనరుల కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు జడ్‌పిటిసి రాపోలు నర్స యయ్య ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి రాపోలు నర్స యయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని వసతులను విద్యార్థినీ విదా ్యర్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మండల విద్యాధికారి పానుగోతు ఛత్రునాయక్ మాట్లాడుతూ ఉచితపాఠ్యపుస్తకాలు నేరేడుచర్ల మండలంలోని విదా ్యర్థులకు 8549 పుస ్తకాలు, 9086 నోటు పుస్తకాలు రాగా ఆయా పాఠశాలలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు




ఎం.బాలు, పి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆర్.శ్రీను, ఆర్. సత్య నారాయణ, నవీన్‌కుమార్, వీరారెడ్డి, ఎంఆర్‌సి సిబ్బందిపి. ప్రతాప్, కె.శ్రీనివాసరెడ్డి, ఎం.పద్మ పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

మేళ్లచెరువు జూన్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శనివారం అంగన్వాడి కేంద్రాల బడి బాట కార్యక్రమాలు, ర్యాలీలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి మాటా ్లడుతూ 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలు గల చిన్నారులందరినీ అంగన్వాడి కేందాల్లో తప్పనిసరిగా చేరి ్పంచాలని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ పౌష్టికాహారములు, వివిధ సౌకర్యాలు, ఆట వస్తువుల ద్వారా విద్యా బోధన, ఉచిత వైద్యం, ఇంకా అనేక సదుపాయాలు చిన్నారులు ఉపయోగించుకోవాలని, తల్లిదండ్రులంతా తమ తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత ్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, కేంద్రాల కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన

మేళ్లచెరువు జూన్ 8 ప్రభాతవార్త

మండలంలోని వెంకట రామాపురంలో శనివారం జరిగిన బడి బాట కా ర్యక్రమాల్లో ఎంఈవో సైదానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతమైన విదా ్య ర్హత గల, అంకితభావం గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యా బోధన ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనలు ఉండటం వలన తల్లిదండ్రులంతా తమ తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. డిజిటల్ టి.విల దారా విద్యా బోధన, ప్రతి నిత్యం క్రీడలపై శి క్షణ, పాఠశాలల్లో లైబ్రరీ, ఫీజులు లేకుండా ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, స్కాలర్ షిప్‌లు, ఉచిత మధ్యాహ్న భోజనం, వివిధ సౌకర్యాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుర వీధుల్లో ర్యాలీలు నిర్వహించి ప్రభుత ్వ పాఠశాలల్లో గల సౌకర్యాలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాలల కమిటీల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిదులు, విదా ్యర్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

మోత్కూ ్ర్,ప్రభాతవార్త:



మండలంలోని మూషిపట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపైన నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వాములకు పంచామృతాలతో అభిషేకం చేసి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పైళ్ల విజయ నర్సిరెడ్డి, తండ సత్తయ్య, పైళ్ల నర్సి రెడ్డి, ఆనందం, సుదర్శన్ రెడ్డి, చెన్నారెడ్డి, దశరథ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్‌మల్లన్న గెలుపు పట్ల హర్షం

మోత్కూ ్ర్,ప్రభాతవార్త:



నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా శనివారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాలుస్తూ, స్వీట్లు తినిపించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, బయ్యని రాజు, అంతటి నర్సయ్య, కోమటి మచ్చగిరి, గడ్డం నర్సింహా, లెంకల వేణు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గులతండాలో ఉచిత వైద్య శిబిరం

నేరేడుచర్ల జూన్ 8 ప్రభాతవార్త




నేరేడుచర్ల మండలం బూర్గులతండాలో ఓరియంటల్ ఇన్సూరెన్స్, రివర్ హాస్పటల్ సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. వివిద రకాల ఆరోగ్య సంబంధిత సమస్యలను, రక్త నమూనాలను తీసుకొని పరీక్షలు జరిపి వాటి నివారణ చర్యలను ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓరియంటల్ డీజె ఎం సావిత్రి, ఎం.వినయ్, సాగర్, సూర్యాపేట మేనేజర్ ఎస్.సాయి, అసిస్టెంట్ మేనేజర్ చౌహాన్, టిపిప గగన్‌దీప్ సింగ్, డాక్టర్ హెచ్.మోతీలాల్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ రాజు, సుమన్, లింగయ ్య, అమీర్, ప్రజాపతి, మాజీ సర్పంచ్ రోజా నాగునాయక్, కార్యదరి ్శ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వం సిద్ధం..

**నేడు గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష**

**జిల్లా వ్యాప్తంగా 21 కేంద్రాల్లో 8871 మంది**

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగ**

**నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**తొలిసారిగా బయోమెట్రిక్ విధానం**

**ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 8 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూరినత చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిని అనుసరించి పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 8871 మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోగా ఇప్పటికే వారందరికీ హాల్‌టిక్కెట్లు జారీ చేశారు. వీరి కోసం మొత్తం 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఇప్పటికే స్పష్టం చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుంది. అభ్యర్థులను 9 గంటల నుంచే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. 10 గంటలకు గేట్లు మూసివేసి తర్వాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

**– అభ్యర్థులకు పలు సూచనలు...**

1. పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతంది. ఖచ్చితంగా 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుంది.
2. పది గంటల తర్వాత ఆలస్యంగా వచ్చినా ఎవరినీ అనుమతించడం జరగదు.
3. పరీక్షకు వచ్చిన అభ్యర్థులు హాల్‌టిక్కెట్ మీద ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి
4. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఒక



కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్‌కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తేవాలి.

5. హాల్ టిక్కెట్‌లో ఫోటో సరిగా లేకపోతే 3 కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టిక్కెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాల్సి ఉంటుంది.
6. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా చూసుకుంటే పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు.
7. పరీక్ష రాయడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారు.
8. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్‌లు, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించరు.
9. పరీక్ష పూర్తి అయిన తర్వాత మద్యాహ్నం ఒంటిగంట వరకు ఎవరినీ బయటకు పంపడం జరగదు.
10. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**– మొత్తం 21 పరీక్షా కేంద్రాలు... 8871 మంది అభ్యర్థులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రూప్1 పరీక్ష కోసం మొత్తం 8871 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. వీరి కోసం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి... రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) 552 మంది, అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ ఏ బ్లాక్ (వేపలగడ్డ), 606 మంది, అబ్దుల్‌కలాం బీ బ్లాక్ (వేపలగడ్డ) 600 మంది, కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ (పాల్వంచ)– 480 మంది, ఎస్ఆర్ జూనియర్ కాలేజీ (రామవరం ఎస్‌బీసీ నగర్) 288 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ (కొత్తగూడెం పోస్టాఫీస్) – 432 మంది, సింగరేణి మహిళా జూనియర్ కాలేజీ (హెడ్డాఫీస్) – 408 మంది, నవభారత్ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ)– 480 మంది, వివేకవర్ధని డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 480 మంది, ధన్వంతరి ఫార్మసీ కాలేజీ (సుజాతనగర్) 264 మంది, సెయింట్‌మేరీ హైస్కూల్ (కొత్తగూడెం) – 408 మంది, ఎస్ఆర్ డీజీ స్కూల్ (రాంనగర్, కొత్తగూడెం) – 504 మంది, గిరిజన బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (నవభారత్) – 600 మంది, కృష్ణవేణి జూనియర్ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 300 మంది, తెలంగాణ శ్రీచైతన్య స్కూల్ (లక్ష్మీదేవిపల్లి) – 288 మంది. సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ (హెడ్డాఫీస్) – 528 మంది, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ (రుద్రంపూర్) – 240 మంది, త్రివేణి స్కూల్ (కొత్తగూడెం) – 225 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ (రుద్రంపూర్) 360 మంది, డీఏవీ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ) 576 మంది, కేఎల్‌ఆర్ ఫార్మసీ కాలేసీ (పాల్వంచ) – 264 మంది మొత్తం కలిపి 8871 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 5454 కేసుల పరిష్కారం

**- జిల్లా జడ్జి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, జూన్ 8 – ప్రభాతవార్త:**
జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 5454 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 5454 కేసులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. కొత్తగూడెం కోర్టులో సివిల్ కేసులు మోటార్ వాహన ప్రమాద కేసుల్లో 12 కేసులకు సంబంధించి రూ.22,45,000, క్రిమినల్ కేసులు 3363, సివిల్ కేసులు 17, పీఎల్‌సీ కేసులు 98 కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు 3379, ఇల్లెందు కోర్టులో సివిల్ కేసులు 1, క్రిమినల్‌కేసులు 452, పీఎల్‌సీ కేసులు 27, మొత్తం పరిష్కారమైన కేసులు 453, భద్రాచలం కోర్టులో క్రిమినల్ కేసులు 1078, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 40, మొత్తం పరిష్కారమైన కేసులు 1118, మణుగూరు కోర్టులో క్రిమినల్ కేసులు 379 పరిష్కారమైనట్లు చెప్పారు.

## పాల్వంచలో భారీ వర్షం

**పాల్వంచ, జూన్ 8 – ప్రభాతవార్త:**



పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో వాహనదారులు, పాదచారులు పరుగులు తీశారు. ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. కొద్దిసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచింది. అదే విధంగా జాతీయ రహదారిపై కూడా భారీగా వరదనీరు చేరింది. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి.

## నేడు జేసీజే మోడల్ టెస్ట్

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**
అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా జూనియన్ సివిల్ జడ్జీ వ్రాసే న్యాయవాదుల కోసం ఈ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఐలు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ సెక్రటరి, జిల్లా అధ్యక్షుడు మీసాల వెంకటేశ్వర్లు, నల్లమల నవీన్‌చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం బార్ అసోసియేషన్ హాల్ ఈ టెస్టు జరుగుతుందని, జేసీజే ఎగ్జామ్స్ వ్రాసే న్యాయవాదులు ఈ జేసీజే మోడల్ టెస్టులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## లోక్ అదాలత్‌తో మానసిక ప్రశాంతత

**-జిల్లా జడ్జీ జీ.రాజగోపాల్**

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**
పెండింగ్ కేసులను లోక్ అధాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకోవడంతో వెలకట్టలేని మానసిక ప్రశాంతతను పొందవచ్చని జిల్లా జడ్జీ జీ.రాజగోపాల్ కక్షిదారులకు సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని అభిప్రాయపడ్డారు. శనివారం లోక్ అధాలత్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా జడ్జీ మాట్లాడుతూ .. దీర్ఘ కాలంగా పరిష్కారం కాని కేసులు లోక్ అధాలత్‌లో పరిష్కరించుకోవడం వల్ల సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. కేసులు ట్రయల్ పూర్తి అయ్యి, తీర్పు రావడానికి ఒక నిర్ధారిత సమయం ఉండదని, లోక్ అధాలత్‌లో పరిష్కారం చేసుకుంటే ఇరు పార్టీలకు న్యాయం



జరగడంతో పాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ .. లోక్ అధాలత్ సక్సెస్ కావడంతో బార్ అసోసియేషన్ సహకారం ఉంటుందని, గతంలో కూడా న్యాయవాదులు సహకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజీ పడిన ఇద్దరు దంపతులను, యాక్సిడెంట్ కేసులో రాజీ పడి రూ.14లక్షల అవార్డు పొందిన పిటిషనర్‌ను జిల్లా జడ్జీ అభినందించి వారికి మొక్కలను బహూకరించారు. లోక్ అధాలత్‌లో రాజీ పడడం ద్వారా విలువైన డబ్బు ఆదా అవడంతో పాటు ఎంతో విలువైన మనఃశాంతి లభిస్తుందని జిల్లా న్యాయమూర్తి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులు, సంపాదనాపరున్ని కోలొొప్పయిన కుటుంబం ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తుంటారని, అటువంటి కేసులను లోక్ అధాలత్‌తో పరిష్క రించినట్లయితే కుటుంబం నిలబడుతుందని న్యాయమూర్తి అన్నారు. జాతీయ లోక్ అధాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించడానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయ వాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, కోర్సు సిబ్బం ది అభినందనీయులన్నారు. కుటుంబ తగాదా లు కోర్సు కేసుల అనంతరం తిరిగి కలుసు కున్న దంపతులకు న్యాయమూర్తి శుభాకాంక్షలు తెలియజేడంతో పాటు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు కే.ఉమాదేవి, వి.అపర్ణ, డీ.రాం ప్రసాదరావు, ఎం.అర్చనాకుమారి, కే.వీ.చం ద్రశేఖర్‌రావు, కే.దీప, వై.బింద్రుప్రియ, వి.మాధవి, బీ.జిని, జూనియర్ న్యాయవాదు లు, కక్షిదారులు పాల్గొన్నారు.




# కరీంనగర్ బాలాజీ నగర్ శ్రీనిధి లయన్స్ క్లబ్ అధ్యక్షుల ఎన్నిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మంగళ సంతోష్ రెడ్డి, ఒంటెల అనిల్ కుమార్ రెడ్డిలు ఎంపికయ్యారు. జూన్7వ తేదిన సంస్థాపన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ సేవలలో భాగంగా గవర్నమెంట్ హాస్పిటల్లో 365 రోజులు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం పేదలకు పంపిణీ చేస్తున్నామని అనాథ(శ్రమంలో పండ్లు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బట్టలు పంపిణీ చేస్తున్నామని, ఇంకా ఉచిత సేవ కార్యక్రమాలు చెయ్యడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింహారాజు కోదండరాం, ఎం.వి.రమణారెడ్డి, వలేటి శ్రీనివాసరావు, సామ రాజేంద్ర ప్రసాద్, కొండా రాంబాబు, గాలిపెల్లి వెంకట్, విష్ణువర్ధన్ రెడ్డి, తిరుమలేష్, కోమల్ రెడ్డి, కరుణాకర్‌లు పాల్గొని లయన్స్ క్లబ్ సంస్థ యొక్క సేవాలు కార్యక్రమాల గురించి తెలిపారు.



అధ్యక్షులుగా ఎన్నికైన వంగల సంతోషరెడ్డి, ఒంటెల అనిల్‌కుమార్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామోజీరావు మృతిపట్ల బండి సంజయ్ సంతాపం

**కరీంనగర్, ప్రభాతవార్త :** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావు మరణం అత్యంత బాధాకరమని భారతీయ జనతా పార్టీ జాతీయ సహాయ కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా రంగంలో తనదైన పంథాతో చెరగని ముద్రవేయడమే కాకుండా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించని యోధుడిగా, మీడియా, వ్యాపార, సినీ రంగాల్లో అత్యద్భుతంగా రాణిస్తూ ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచిన మహనీయుడని అన్నారు. మీడియా మొఘల్‌గా పేరుగాంచిన రామోజీరావును కలిసినప్పుడెల్లా ఎన్నో గొప్ప విషయాలను చెప్పేవారని, రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయనతో కలిసి చంద్రయాన్‌ను వీక్షించడం మర్చిపోలేని అనుభూతి ఉందని, తనలాంటి ఎందరికో మార్గదర్శిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రపంచంలోనే అత్యద్భుతమైన రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించి తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తించి తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి

**- పెద్దపల్లి రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మినర్సయ్య**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 9న ఆదివారం నిర్వహించబడే గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష కోసం పెద్దపల్లి జిల్లా పరిధిలోని 14 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దపల్లి రీజనల్ కో ఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మినర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 1 పరీక్షకు పెద్దపల్లి జిల్లా పరిధిలోని పెద్దపల్లిలో 6, సుల్తానాబాద్‌లో 2, రామగిరిలో ఒకటి, రామగుండంలో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలుపుతూ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలియజేసిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం9గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల లోపే పరీక్ష కేంద్రం లోపలికి చేరుకోవాలని, 10గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లభించదని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఐడి కార్డు,మూడు ఫొటోలు తీసుకు రావాలని, షూస్ ధరించకుండా కేవలం చెప్పులు ధరించి రావాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు ఎవరూ కూడా మెహందీ, కోన్ లాంటివి లేకుండా చూసుకొని పరీక్ష కేంద్రం సిబ్బందికి సహకరించాలని కోరారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైజెస్, చేతి గడియారాలు, సెల్‌ఫోన్లు తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని, ఉదయం 9గంటల లోగా పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లి

# జన్మదినం సందర్భంగా క్రీడాపోటీలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈనెల 10న జన్మదిన వేడుకల సందర్భంగా మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ క్రీడా పోటీలను ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రీధర్ శనివారం తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాణ జన్మదిన వేడుకల సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.3116, రెండవ బహుమతిగా రూ.2116 నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎడ్ల శ్రీధర్ కోరారు.

# త్వరలోనే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మోక్షం

**- శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా త్వరలోనే ఉపాద్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌కు మోక్షం లభిస్తుందని దాని ద్వారా మండల విద్యాధికారి పోస్టులు భర్తీ అవుతాయని శాసనమండలి సభ్యులు కూర రగోత్తంరెడ్డి అన్నారు.పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినిపల్లి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తుందని అన్నారు.పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు ఉచిత కరెంటు అందజేస్తూ ప్రభుత్వం అదే విధంగా పెండింగ్ బిల్లులు జూలూ చివరి వారం వరకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు మాట్లాడుతూ పండితులు పోస్టులు అప్ గ్రేడషన్ పిఆర్టీయు తోనే సాధ్యమైందని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన ప్రభుత్వ,జిల్లా పరిషత్,మైనార్టీ రెసిడెన్షియల్,సోషల్ వెల్ఫేర్,కెజిబివి అండ్ మోడల్ స్కూల్ పాఠశాలల 37 మంది విద్యార్థులకు అలాగే 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 101 మంది ప్రదానోద్యాయులకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక వర్గసభ్యులు జాలి మహేంధర్‌రెడ్డి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ముస్కుతిరుపతిరెడ్డి,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు,కిషన్,పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ప్రదాన కార్యదర్శి సురేష్,కృష్ణమూర్తి మండల విద్యాధికారులు గాయత్రి, జమున, గంగాధర్,భీమయ్య,నరేశం,ఆనందరావు,డిసిఈబి సెక్రెటరీ మురళి మనోహర్‌చారీ, సంఘ బాధ్యులు ఎవియన్ రాజు, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, జమీల్, దుబ్బయ్య, చంద్రప్రకాష్, మల్లారెడ్డి, వాజిద్, జమున, చందన, విద్యదేవి, పద్మ, శ్రీదేవి, వసంత, రాధాలక్ష్మి 18 మండలాల అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా బాధ్యులు విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష-2024ను తిరిగి మళ్లీ నిర్వహించాలి

**వైద్య విద్యార్థుల డిమాండ్-నిరసన**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత నెలలో నిర్వహించిన నీట్-2024 పరీక్షను తిరిగి నిర్వహించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.జగిత్యాల పట్టణంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద శనివారం నీట్ పరీక్ష తిరిగి మళ్లి నిర్వహించాలని కోరుతూ ప్లకార్డులతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ చరిత్రలో ఇద్దరు,ముగ్గురు మినహా 60 మందికి పైగా ఆల్ ఇండియా స్థాయిలో మొదటి ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తుందన్నారు.దేశంలోని డిల్లీ,హర్యానా ప్రాంతంలో నీట్ పరీక్ష లీక్ అయ్యిందని ఆరోపణలు వచ్చాయని,ఆరోపణలపై ఎలాంటి చర్యలు లేకపోవడం విచారకరం అన్నారు.నాలుగైదు ఏళ్ల కోచింగ్‌లు తీసుకునే విద్యార్థులకు సైతం ఇన్నేళ్లుగా రాని మొదటి ర్యాంక్‌లు ఇప్పుడెలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు.కటాఫ్,నెగిటివ్ మార్కులకు బిన్నంగా నీట్ ఫలితాలు ఉండడం విచారకరం అన్నారు.24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడే విదంగా నేషనల్ టెస్ట్ ఏజెన్సీ చేపట్టిన నీట్-2024 పరీక్ష నిర్వహణపై వచ్చిన ఆరోపణలకు నైతిక బాద్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం జ్యూడిషియరీ విచారణ జరిపించాలని నీట్-2024ను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాక్టర్ వినూత్న రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ముద్దాం విజయ్, మహేష్‌రెడ్డి, బాలాజీ, శివసాయిరెడ్డి, భాను ప్రకాష్, తదితరులున్నారు.

## ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉన్నత ఫలితాలు

# సాధించడం అభినందనీయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయమి అలాగే భవిష్యత్తులో సైతం విద్యార్థులు మరింత కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని వివిధ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10 జిపిఎ సాధించిన వారికి స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో తన భర్త జక్కు రవీంధర్ సహకారంతో శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ఆంగ్లో వేదిక్ కాన్వెంట్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు,శ్రీ చైతన్య భారతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి గ్లోబల్ స్కూల్‌కు చెందిన ఓ విద్యార్థితోపాటు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులను లక్ష్మణ్ కుమార్ సన్మానించి మెమోంటోలను అందజేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నత చదువుల్లో సైతం అలాగే కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించారని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బాధినేని రాజేంధర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,శైలేంధర్‌రెడ్డి,పాఠశాల నిర్వాహకులు తోట శంకర్,గట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ నిండు ప్రాణం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర తిరుపతి రోడ్డు ప్రమాదానికి గురికావడం జరిగింది. ఈ ప్రమాదంతో తిరుపతి తల పగిలి సీరియస్‌గా ఉన్నారు. దీంతో కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి కూలి నాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అలాగే ఈ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం మానవత్వం ఉన్నవారు స్పందించి మీకు తోచిన సహాయం చేయగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. దాతలు ముందుకు వచ్చి ఫోన్ పే, గూగుల్ పే 9441112852 నెంబర్‌కు డబ్బులు పంపగలరని కోరారు.

# అంగరంగ వైభవంగా సాయి సన్నిధి వార్షికోత్సవ వేడుకలు

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**చింతపల్లి, 8జూన్, ప్రభాతవార్త:**
చింతపల్లి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం వేకువజామునుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. వార్షికోత్సవ ప్రత్యేక పూజల్లో భాగంగా వేద పండితులు మంటపారాధనలు, హవనములు, గండబేరుండ లక్ష్మి నరసింహ హోమం, లక్ష్మి కామధేను హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. మరో షిరిడిగా పేరుగాంచిన ఈ దేవాలయానికి ఇతర జిల్లాల వారు పోటెత్తడంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ, కోశాధికారి ఊరె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్, వేదపండితులు చండి ఉపాసకులు కొడకండ్ల శ్రీరామ్ శరన్‌శర్మ, బ్రహ్మశ్రీ చానగొండ శివకిరణ్ శర్మ, ఆలయ పూజారులు, వివిద ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.





# చట్టంపై విశ్వాసంతో కేసులు రాజీ పడడమే మహోత్తరమైన రాజీ మార్గము

## జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్





**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:**
న్యాయం, చట్టం, ధర్మంపై విశ్వాసంతో కేసులు రాజీ పడడమే మహోత్తరమైన రాజీ మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు సూచించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను భువనగిరి కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ సంస్థ అధికారి ఏ.జయరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొన్ని స్నేహపూర్వక వాతావరణంలో ఉండటమే కాకుండా సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని, లోక్ అదాలత్‌లో వరకట్నం, క్రిమినల్ కేసులోని ఇరువురు భార్య భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనములో కలువటం విశేషం అని అన్నారు. జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడమైనదని, కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 8421 క్రిమినల్ కేసులు, 6 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు, టెలిఫోన్ ఋణ బకాయల కేసులు 15, ఎస్‌బిఐ 13 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 13974 మొత్తం 22429 పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వరరావు, ఏసీపీ రవీందర్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్ గౌడ్, ఏపీపీ ఓ.సౌజన్య, న్యాయ సలహా న్యాయవాదులు ఎస్.జయపాల్ రెడ్డి, జి.శంకర్, కక్షిదారులు, పోలీస్ యంత్రాంగం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రిపోర్టర్ నుంచి ఎమ్మెల్సీ వరకు తీన్మార్ మల్లన్న జర్నీ ఇదే ..

**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో నిర్వహించిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. ఈయనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చింది. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ బుధవారం మొదలై శుక్రవారం రాత్రి వరకు కొనసాగింది. పోలైన మొత్తం మొదటి ప్రాధాన్య ఓట్లు 3,36,013లో మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం చేయలకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం 51 మంది ఎలిమినేషన్ ప్రక్రియలో తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని ఎలిమినేషన్ చేయగా తీన్మార్ మల్లన్నకు కావాల్సిన గెలుపు కోటలో తీన్మార్ మల్లన్నకు 1,55,059 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారి హరిచందన దాసరి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజేతగా శుక్రవారం రాత్రి ప్రకటించారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి 1,04,248 ఓట్లు వచ్చాయంటే తొలి ప్రాధాన్య ఓట్లలో మల్లన్న 18,565 ఓట్ల మెజార్టీలో ఉన్నారు. అయితే పోలైన ఓట్లలో 50 శాతం పైచిలుకు ఓట్లు దక్కించుకున్న వారినే విజేతగా ప్రకటించాలన్నది రూల్. మరోవైపు తొలి ప్రాధాన్య ఓట్లలో 25,877 చెల్లుబాటు కాలేదు. కాబట్టి చెల్లుబాటైన 3,10,136 ఓట్లలో సగానికి పైగా వచ్చిన వారే విజేతగా అవుతారు. కానీ ఎవరికి మెజార్టీ రాకపోవడంతో గురువారం రాత్రి 9 గంటల నుంచి రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును ఎన్నికల అధికారులు చేపట్టారు. ఇందులో 32,282 ఓట్లు వస్తే మల్లన్న విజేత అవుతారు. రాకేష్‌రెడ్డి గెలవాలంటే మాత్రం 50,847 ఓట్లు అవసరం. మొత్తం ఐదు రౌండ్ల రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో నాలుగు రౌండ్లు తీన్మార్ మల్లన్న ఆధిక్యం ప్రదర్శించారు. కానీ చివరి రౌండ్‌లో ఓట్లు తగ్గడంతో మెజార్టీ లేకుండా పోయింది. దీంతో ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. మొత్తం 52 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచారు. లీడ్‌లో ఉన్న తీన్మార్ మల్లన్న, ఏనుగుల రాకేష్‌రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కుమార్‌లకు మిగిలిన 48 మందికి వచ్చిన 10,065 ఓట్లను బదిలీ చేస్తారు. ఇలా చేసిన విజేతలకు అవసరమైన ఓట్లు సరిపోవు. కాబటి ... నాలుగు, మూడు స్థానాల్లో ఉన్న అశోక్‌కుమార్ (29697), ప్రేమేందర్‌రెడ్డి (42,313) ఏనుగు రాకేష్‌రెడ్డి ఓట్లను కూడా లెక్కించారు. మూడేళ్ళ క్రితం 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోను ఇదే పరిస్థితి ఎదురైంది. అప్పట్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, మల్లన్నకు గట్టి పోటీ జరిగింది. జేఏసీ నేత కోదండరామ్‌కు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్య ఓట్లను మల్లన్నకు ట్రాన్స్‌ఫర్ చేసినా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని చేరుకోలేకపోయారు. ఇప్పుడు ఆ పరిస్థితి మిగతా అభ్యర్థులకు ఉన్నందున తొలి ప్రాధాన్య ఓట్లలో 1,55వేల పైచిలుకు ఓట్లు సాధించిన మల్లన్ననే విజేతగా శుక్రవారం రాత్రి ప్రకటించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని చేరుకోలేకపోయారు. ఇప్పుడు ఆ పరిస్థితి మిగతా అభ్యర్థులకు ఉన్నందున తొలి ప్రాధాన్య ఓట్లలో 1,55వేలు పై చిలుకు ఓట్లు సాధించిన మల్లన్ననే విజేతగా నిలిచారు.

### మల్లన్న ప్రయాణమిలా ...

తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్‌కుమార్. 1983 జనవరి 17న తెలంగాణలోని ప్రస్తుత యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం



మాదాపురం గ్రామంలో జన్మించారు. ఓ సాధారణ విలేకరిగా ఆయన ప్రయాణం ప్రారంభించారు. ఈ క్రమంలో పాపులర్ అయిన తీన్మార్ వార్తలు ప్రోగ్రాం పేరే ఇప్పుడాయన ఇంటిపేరు అయింది. తీన్మార్ మల్లన్నగానే చాలా మందికి పరిచయం. ఆ తరువాత ఆయనే సొంతంగా ఓ న్యూస్ చానల్ ప్రారంభించి ... తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాల పనితీరుపై విశ్లేషణలు చేయడం ప్రారంభించారు. ప్రధానంగా తెలంగాణలో గత ప్రభుత్వం అవలంభించిన విధానాలపై ఆయన పోరాటం చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో ఆయన ఓ ట్రెండ్ సృష్టించారని చెప్పవచ్చు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతున్న తీన్మార్ మల్లన్నపై అనేకమార్లు దాడులు సైతం జరిగాయి. పోలీసుల వేధింపులు, అరెస్టులు తప్పలేదు. పలు కేసుల కారణంగా ఆయన కొద్ది రోజులు జైలు జీవితం సైతం గడిపారు. గతంలో భారతీయ జనతా పార్టీ నుంచి బయటకు వచ్చారు. ఆ తరువాత కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ పార్టీ మద్దతుతోనే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూన్ 8 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రో క్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామివారి గరుడ వాహనసేవలో భక్తులు పాల్గొని, కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల కోడ్

## అధికారుల బదిలీలకు రంగం సిద్ధం

## ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నం

**భువనగిరి, ప్రభాతవార్త :**
గత కొన్ని నెలల పాటు అమలులో ఉన్న ఎన్నికల కోడ్ గత రెండు రోజుల క్రితం ముగిసింది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు సూచన ప్రాయంగా ఉన్నత ఆధికారుల దృష్టిలో పెట్టారు. తమకు అనుకూలమైన అధికారులను మండల పరిషత్, రెవెన్యూ, పోలీసు శాఖ, ఇంజనీరింగ్ విభాగాల్లో నియమించుకునేందుకు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తనకు అనుకూలమైన అధికారుల జాబితాను ఇప్పటికే తయారు చేసి జిల్లా అధికారులకు నివేదించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ ప్రక్రియ ఎంపీ ఎన్నికల ముందే జరగాల్సి ఉంది. కాగా .. అధికారుల బదిలీలకు ముందే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మూడు మాసాలుగా అధికారుల బదిలీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నెల 6న ఎన్నికల కోడ్ ముగిసి పోయింది. కాగా పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని ఒకే పార్లమెంట్ పరిధిలో మూడు సంవత్సరాలకు మించి పనిచేస్తున్న అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలనే నిబంధనల మేరకు కీలక శాఖలు ఉన్న అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఎన్నికల కోడ్ ముగియడంతో సదరు అధికారులు తమకు అనుకూలమైన ప్రదేశంలో పోస్టింగ్ ఇప్పించుకునేందుకు ఆయా ప్రాంతాలలోని స్థానిక నేతల సహకారంతో ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. మరో 15 రోజులు గడిస్తే అధికారుల బదిలీలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపే వాతావరణం కనిపిస్తుంది. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కొంతమంది అధికారులు అదనపు బాధ్యతలుగా మూడు, నాలుగు మండలాలను నిర్వహిస్తున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాలు ఎమ్మెల్యేలకు వివరించడంతో ప్రత్యేక కసరత్తులు ప్రారంభించారు. మరికొద్ది రోజుల్లో అధికారుల బదిలీలు అధికారికంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.